

రేవంత్ పుట్టినరోజు.. మోదీ, సోనియా, మమత విషెస్

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



చంద్రబాబు సర్కార్ కక్ష సాధింపు.. సీదిరి అప్పలరాజుకు నోటీసులు


సంపుటి : 03 సంచిక : 267 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, ఆదివారం 09-11-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## భవిష్యత్‌లో వైసీపీ కనుమరుగవడం ఖాయం



❖మాజీ సీఎం జగన్‌పై బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఫైర్ అయ్యారు.

❖రాష్ట్ర అభివృద్ధి, వైసీపీ చేసిన అవినీతిపై ఇటీవల జరిగిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడానని.. గత వైసీపీ ప్రభుత్వంలో చేసిన అరాచకాలు, మోసాలను, దోపిడీని ప్రస్తావించినట్లు తెలిపారు.

మాజీ సీఎం జగన్‌పై బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఫైర్ అయ్యారు. మీడియాతో మాట్లాడుతూ.. మిగతా 2లో

## చేసింది చెప్పుకోలేం...
# అదే మన బలహీనత!

కురుబలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం

'నా తల్లిదండ్రులను అవమానిస్తే వదిలిపెడతానా..?

భక్త కనకదాస విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు.

కల్యాణదుర్గంలో 'ఉత్తమ కార్యకర్తల సమావేశం'

చేసింది చెప్పుకోకపోవడం వల్లే గతంలో ఓడిపోయామన్న లోకేశ్

పనిచేసే కార్యకర్తలను జల్లెడబట్టి నామినేటెడ్ పదవులు ఇస్తామని వెల్లడి

వైసీపీ శవరాజకీయాలు, ఫేక్ ప్రచారాలపై తీవ్ర విమర్శలు

తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచిన కురుబ సోదరులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు.

కళ్యాణదుర్గంలో భక్త కనకదాస 538వ జయంతి సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు.

తెలుగుదేశం అంటేనే బీసీల పార్టీ అన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలు అన్ని విధాలుగా టీడీపీకి అండగా నిలిచారన్నారు.

ఇప్పుడు మేము బీసీలను బలోపేతం చేయడానికి అన్నివిధాలుగా కృషిచేస్తున్నామని ప్రకటించారు.

మహా భక్తుడు కనకదాస జయంతి సందర్భంగా భక్త కనకదాస విగ్రహావిష్కరణ చేయడం, కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించడం తన జీవితంలో మార్చిపోలేని రోజుగా అభివర్ణించారు.

భైరవానితిప్ప ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది టీడీపీ, పూర్తిచేసేది కూడా టీడీపీనే అని మంత్రి లోకేష్ కుండబద్ధలు కొట్టారు.



తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచిన కురుబ సోదరులను గుండెల్లో పెట్టుకుని చూసుకు ంటామని రాష్ట్ర విద్య, ఐటీ, మిగతా 2లో

## 'కర్నూలు బస్సు దగ్ధానికి మద్యమే కారణం'




▶▶కర్నూలు బస్సు దగ్ధానికి మద్యమే కారణమన్న సంగతి అందరికీ తెలుసని, కానీ అదే విషయాన్ని సోషల్ మీడియాలో ఎట్టిన వారిపై కూటమి ప్రభుత్వం కేసులు పెడుతుందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుదాకర్‌బాబు విమర్శించారు.

▶▶ఇప్పుడు ఏకంగా వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలోకి పోలీసులు వచ్చారని, తమ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీహరి నోటీసులు ఇచ్చారన్నారు.



## జీ-20 సదస్సును బహిష్కరిస్తున్నాం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు.

ఈ ఏడాది దక్షిణాఫ్రికాలో జరగనున్న జీ-20 సదస్సును అమెరికా బాయ్‌కాట్ చేస్తున్నట్టు ట్రంప్ తాజాగా ఓ ప్రకటనలో తెలిపారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది దక్షిణాఫ్రికాలో జరగనున్న జీ-20 సదస్సును అమెరికా బాయ్‌కాట్ చేస్తున్నట్టు ట్రంప్ తాజాగా ఓ ప్రకటనలో తెలిపారు. ఇదే సమయంలో జీ-20 గ్రూప్ నుంచి దక్షిణాఫ్రికాను తొలగించాలని డిమాండ్ చేశారు. మిగతా 2లో

## ఫాదర్ ఆఫ్ డీఎన్ఏ జేమ్స్ డీ వాట్సాన్ కన్నుమూత..!

నోబెల్ అవార్డు గ్రహీత, ప్రముఖ ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త జేమ్స్ డీ వాట్సాన్ (97) తుదిశ్వాస విడిచారు.

జీవం ఉనికికి కారణమైన డీఎన్ఏ నిర్మాణాన్ని ఆయనే కనుగొన్నారు.




నోబెల్ అవార్డు గ్రహీత, ప్రముఖ ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త జేమ్స్ డీ వాట్సాన్ (97) తుదిశ్వాస విడిచారు. జీవం ఉనికికి కారణమైన మిగతా 2లో

## జూబ్లీహిల్స్‌కు వస్తేనే ప్రచారం చేసినట్లా?



❄జూబ్లీహిల్స్‌లో ప్రచారంపై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

❄తాను జూబ్లీహిల్స్‌కు రాకపోయినా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నానని అన్నారు.

❄జూబ్లీహిల్స్‌లో పర్యటిస్తూ ప్రచారం చేసేవాళ్లకంటే నా మాటలే క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి బలంగా వెళుతున్నాయని అన్నారు.

జూబ్లీహిల్స్‌లో ప్రచారంపై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు.తాను జూబ్లీహిల్స్‌కు రాకపోయినా మిగతా 2లో

## కేటీఆర్, కిషన్ రెడ్డి బ్యాడ్ బ్రదర్స్..
# ఏం చేశారో తెలుసా?

బకాయిలు ఈరోజు కాకుంటే రేపు వస్తాయి

అడ్డగోలుగా ఫీజులు పెంచుతున్నారు..

కాలేజీలపై రేవంత్ రెడ్డి ఆగ్రహం

మా హయాంలో బకాయిలు ముందుగా చెల్లిస్తాం

విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దు

కాలేజీలు బంద్ పెడితే విద్యార్థులు కోల్పోయిన సమయం తిరిగి వస్తుందా అని నిలదీత

వచ్చే ఆదాయంతో రాష్ట్రాన్ని ఎలా నడపాలని ప్రశ్న

జూబ్లీహిల్స్ ఓటర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సూచనలు చేశారు.

తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి..గత రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తాము చేసిన అభివృద్ధి చూసి ఓటేయాలని కోరారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అక్షరాల రూ.8 లక్షల కోట్ల అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మార్చారని అన్నారు.

రూ.16 వేల మిగులు బడ్జెట్‌లో ఉన్న తెలంగాణను ఈ దుస్థితికి తెచ్చారని అన్నారు.

అప్పులకు వడ్డీలు కడుతూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు.

గతంలో కాంగ్రెస్ హయాంలో ఆ తర్వాత టీడీపీ హయాంలో ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ హయాంలో రాష్ట్రం అభివృద్ధి చెందింది తప్ప.. గత పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు.

మెట్రో రైలు, ఔటర్ రింగ్ రోడ్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఇలా చెప్పుకుంటూ పోతే.. హైదరాబాద్‌కు అంతర్జాతీయ గుర్తింపు రావడానికి కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలే అని చెప్పారు.

బీఆర్ఎస్‌తో పాటు బీజేపీతో కూడా తెలంగాణకు ఒరిగిందేమీ లేదని అన్నారు.



జూబ్లీహిల్స్ ఓటర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సూచనలు చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి..గత రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తాము చేసిన అభివృద్ధి చూసి ఓటేయాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అక్షరాల రూ. 8 లక్షల కోట్ల అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మార్చారని అన్నారు. రూ. 16 వేల మిగులు బడ్జెట్‌లో ఉన్న తెలంగాణను ఈ దుస్థితికి తెచ్చారని అన్నారు. మిగతా 2లో

## ఎర్రగడ్డలో చేర్పించాల్సిన బాధ్యత
# జూబ్లీహిల్స్ ప్రజలదే

'జూబ్లీహిల్స్ ఎన్నికల్లో నిశ్శబ్ద విప్లవం రాబోతున్నది'

పటాన్‌చెరు నియోజకవర్గంలోని కొల్లూరు కేసీఆర్ నగర్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీవాసుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. నిన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇక్కడికి వస్తే కుర్చీలు ఖాళీ ఉన్నాయి.. మన మీటింగ్‌కు మూడుసార్లు కుర్చీలు తెప్పించినా సరిపోవడం లేదని సెటైర్ వేశారు. కొల్లూరు డబుల్ బెడ్‌రూమ్స్‌కు పేరు కేసీఆర్ నగర్ అనే పేరు పెట్టుకున్నాం.. ఇన్ని ఇళ్లు చూసి అబ్బా కేసీఆర్ ఇంత పెద్ద ఇల్లు కట్టాడా? అని ఆశ్చర్య పోయారట.



పటాన్‌చెరు నియోజకవర్గంలోని కొల్లూరు కేసీఆర్ నగర్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీవాసుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. నిన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇక్కడికి వస్తే కుర్చీలు ఖాళీ ఉన్నాయి.. మన మీటింగ్‌కు మూడుసార్లు కుర్చీలు తెప్పించినా సరిపోవడం లేదని సెటైర్ వేశారు. కొల్లూరు డబుల్ బెడ్‌రూమ్స్‌కు మిగతా 2లో

## మీకు ఇంకా బుద్ధి రాలేదా



⌘జగన్ పేటీఎం బ్యాచ్ మూల్యం చెల్లించుకోక తప్పదని అనురాధ హెచ్చరిక

⌘తల్లి, చెల్లిని కూడా జగన్ వదల్లేదని తీవ్ర విమర్శ

⌘అనుచిత పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు తప్పవని వార్నింగ్

వైసీపీ అధినేత జగన్, ఆయన సోషల్ మీడియా వర్గాలపై శాసనమండలి మిగతా 2లో

## రెడ్ బుక్‌కు నేనే కాదు..
# నా కుక్క కూడా భయపడదు

తీర్థయాత్రలు మనస్సాక్షిని మేల్కొలుపుతాయి

లోకేష్.. ఎంత మందిని జైలులో పెడతావు?: అంబటి

లోకేశ్ రెడ్‌బుక్‌కు తాను కాదు.. తన కుక్క కూడా భయపడదని వైసీపీ ముఖ్య నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.

మంత్రి నారా లోకేష్‌కు కక్ష సాధింపు చర్యలు తప్ప రాష్ట్ర అభివృద్ధి తెలియదని అన్నారు.



లోకేశ్ రెడ్‌బుక్‌కు తాను కాదు.. తన కుక్క కూడా భయపడదని వైసీపీ ముఖ్య నేత, మిగతా 2లో

## ఎర్రచందనం స్మగ్లింగ్, నిరోధక
# చర్యలపై అధికారులతో సమీక్ష

రిజర్వ్ ఫారెస్ట్ వాచ్ టవర్ నుంచి అటవీ ప్రాంతం పరిశీలన

కాలినడకన మామండూరు అడవుల్లో తిరిగిన మంత్రి పవన్ కల్యాణ్

అడవిలో 4 కిలోమీటర్లకు పైగా ప్రయాణం, 2 కిలోమీటర్ల కాలినడక

ఎర్రచందనం, అరుదైన మొక్కల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్న పవన్



ఏపీ ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. మిగతా 2లో

## జీ-20 సదస్సును బహిష్కరిస్తున్నాం

అయితే, ఇందుకు గల కారణాలను ట్రంప్ వెల్లడించారు.అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా..'జీ-20 సదస్సు దక్షిణాఫ్రికాలో జరగడం పూర్తిగా అవమానకరం. ఆ దేశంలో మైనార్టీలు అయిన తెల్లజాతి రైతులపై హింస, ఆస్తుల స్వాధీనం, హత్యలు జరుగుతున్నాయి. అక్కడ జరుగుతున్న దారుణాలు ప్రపంచానికి తెలియాలి. అందుకే అమెరికా జీ-20 సదస్సుల్లో అమెరికా పాల్గొనడం లేదు. జీ-20 దేశాల అధినేతల సదస్సుకు అమెరికా నుంచి ఎవరూ హాజరు కావడం లేదు. ఈ సదస్సును బహిష్కరిస్తున్నాం' అని చెప్పుకొచ్చారు.అయితే, ఇటీవల మియామిలో చేసిన ప్రసంగంలో దక్షిణాఫ్రికాను జీ-20 గ్రూప్ నుంచి తొలగించాలని డిమాండ్ చేసిన ట్రంప్, తాజాగా అక్కడ జరిగే సదస్సును బహిష్కరించాలని నిర్ణయించారు. కాగా, తెల్లజాతి ఆఫ్రికన్ రైతులు దక్షిణాఫ్రికాలో దాడులకు గురవుతున్నారని, అక్కడి సర్కారు వారిని రక్షించడంలో విఫలమైందంటూ ఆరోపించారు. ఈ క్రమంలో దక్షిణాఫ్రికాకు చెందిన తెల్లజాతీయుల కోసం ట్రంప్ ప్రభుత్వం చర్యలు కూడా చేపట్టింది. వలసదారులకు ఆశ్రయం ఇస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది.అధ్యక్షుడు ట్రంప్ ఆరోపణలను దక్షిణాఫ్రికా ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది.

## ఫాదర్ ఆఫ్ డీఎన్ఏ జేమ్స్ డీ వాట్సాన్ కన్నుమూత..!

డీఎన్ఏ నిర్మాణాన్ని ఆయనే కనుగొన్నారు. న్యూయార్క్‌కు చెందిన కోల్డ్ స్ప్రింగ్ హార్బర్ లేబొరేటరీ ఈ విషయాన్ని ధ్రువీకరించింది. 1953లో డీఎన్ఏ డబుల్ హెలిక్స్ ఆవిష్కరణతో ఆయన గుర్తింపు పొందారు. మెలికలు తిరిగిన నిచ్చెన ఆకారంలో ఉన్న డీఎన్ఏ నిర్మాణాన్ని డబుల్ హెలికల్ స్ట్రక్చర్‌గా పిలుస్తారు. ఇందుకుగాను బ్రిటన్ శాస్త్రవేత్త ఫ్రాంసిస్ క్రిక్, మారిస్ విల్కిన్స్‌లతో కలిసి జేమ్స్ డీ వాట్సాన్ 1962లో వైద్యశాస్త్రంలో నోబెల్ పురస్కారాన్ని అందుకున్నారు.డబుల్ హెలిక్స్ సైన్స్, సమాజంపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. అయితే, వివాదాస్పద ప్రకటనలు చేసినందుకు వాట్సన్ తన చివరి సంవత్సరాల్లో విమర్శలను ఎదుర్కోవాల్సి వచ్చింది. నల్లజాతీయుల మేధస్సుపై ఆయన అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. దాంతో ఆయన 2007లో కోల్డ్ స్ప్రింగ్ హార్బర్ ల్యాబ్ నుంచి సస్పెండ్ చేశారు. జేమ్స్ డీ వాట్సన్ 1928లో చికాగోలో జన్మించారు. యూనివర్సిటీ ఆఫ్ చికాగోలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఆ తర్వాత ఇండియానా యూనివర్సిటీలో జన్యుశాస్త్రంలో పీహెచ్‌డీ చేశారు. 1951లో కేంబ్రిడ్జ్ యూనివర్సిటీకి చెందిన కావెండిష్ లేబొరేటరీలో చేరారు. అక్కడే ఆయనకు క్రిక్ పరిచయమయ్యారు. ఇద్దరూ కలిసి డీఎన్ఏపై విస్తృత పరిశోధనలు నిర్వహించారు.

## జూబ్లీహిల్స్‌కు వస్తేనే ప్రచారం చేసినట్లా?

సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నానని అన్నారు. జూబ్లీహిల్స్‌లో పర్యటిస్తూ ప్రచారం చేసేవాళ్లకంటే నా మాటలే క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి బలంగా వెళుతున్నాయని అన్నారు. జూబ్లీహిల్స్‌కు వచ్చి ప్రచారం చేస్తేనే చేసినట్లు కాదు.. ఎక్కడి నుంచి చేసినా చేసినట్లే అని చెప్పారు.నిజామాబాద్‌లో పార్టీ బలంగా ఉందనే విషయాన్ని అంతా తమనించాలని హితవు పలికారు. అనవసరంగా ప్రచారానికి రాలేదని నాపై కంప్లైంట్ చేయొద్దు అని స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. అంతకుముందు కేసీఆర్ కుటుంబంపై ఎంపీ అర్వింద్ రెచ్చిపోయారు. కేసీఆర్ అధికారంలో ఉన్న పదేళ్లు లెక్కలేనన్ని పాపాలు చేశారన్నారు.కాళేశ్వరాన్ని కట్టి లక్ష కోట్ల రూపాయలు ముంచేసి సముద్రం పాలు చేశాడని, తెలంగాణను అప్పులపాలు చేశాడని దుమ్మెత్తి పోశారు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ కేసు, రియల్ ఎస్టేట్ స్కామ్ వంటి ఎన్నో కేసుల్లో రేవంత్ సర్కారు ముందుకెళ్లలేని దుస్థితిలో ఉందన్నారు. రేవంత్ రెడ్డి అసమర్థుడని అర్వింద్ అన్నారు. రేవంత్ రెడ్డి కేసీఆర్‌తో ములాఖత్ అయ్యారని అర్వింద్ ఆరోపించారు. నిజామాబాద్ మార్కెట్ యార్డులో వస్తున్న ఆదాయాన్ని అంతా కేసీఆర్ హయాంలో సిరిసిల్ల, సిద్దిపేట లకే తీసుకెళ్లారని విమర్శించారు.హైదరాబాద్ నగర పరిధిలో జరిగే జూబ్లిహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారానికి తాను రావడం లేదనే వ్యవహారంపై బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ హాట్ కామెంట్స్ చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. తాను జూబ్లీహిల్స్ ప్రచారానికి రాకపోయినా, సోషల్ మీడియాలో అంతకన్నా ఎక్కువ ప్రచారం చేస్తున్నానని ధర్మపురి అరవింద్ వ్యాఖ్యానించారు.

## మీకు ఇంకా బుద్ధి రాలేదా

చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ పెంచి పోషిస్తున్న 'పేటీఎం బ్యాచ్' తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆమె గట్టిగా హెచ్చరించారు. సొంత తల్లిని, చెల్లిని కూడా వదలకుండా వ్యక్తిత్వ హననానికి పాల్పడిన దుర్మార్గుడు జగన్ అని అనురాధ విమర్శించారు.కల్తీ మద్యంతో రాష్ట్రంలో 30 వేల మంది ప్రాణాలు తీసి, ఎందరో తల్లులకు కడుపుకోత మిగిల్చారని ఆమె మండిపడ్డారు. సోషల్ మీడియాలో యువతతో తప్పుడు పోస్టులు పెట్టించి, వారిని జైలు పాలు చేస్తూ తల్లిదండ్రులకు ఆవేదన మిగులుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలతో జగన్ చేయిస్తున్న ఇలాంటి వికృత చేష్టల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భాస్కర్ రెడ్డి లాంటి వారిని ఎంతమందిని ప్రయోగించినా, వారంతా కటకటాల వెనక్కి వెళ్లడం ఖాయమన్నారు.తలా తోక లేని వ్యాఖ్యలతో మహిళలను కించపరిచే వారు అసలు మనుషులేనా అని ఆమె నిలదీశారు. "పనికిమాలిన పేటీఎం బ్యాచ్‌తో ఇంకెంత కాలం విషప్రచారం సాగిస్తారు? ప్రజలు 11 సీట్లు ఇచ్చినా మీకు ఇంకా బుద్ధి రాలేదా?" అని ప్రశ్నించారు.

## భవిష్యత్‌లో వైసీపీ కనుమరుగవడం ఖాయం

రాష్ట్ర అభివృద్ధి, వైసీపీ చేసిన అవినీతిపై ఇటీవల జరిగిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడానని.. గత వైసీపీ ప్రభుత్వంలో చేసిన అరాచకాలు, మోసాలను, దోపిడీని ప్రస్తావించినట్లు తెలిపారు. దీంతో కొంతమంది వైసీపీ నేతలు, ఎమ్మెల్యేలు తనపైన వ్యక్తిగత దూషణలు చేశారని మండిపడ్డారు. వైసీపీ సోషల్ మీడియా వేదికగా తనపై అబద్ధాలు ప్రచారం చేశారని ఫైర్ అయ్యారు. జగన్ మెప్పు పొందేందుకు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని విరుచుకుపడ్డారు. అనవసరంగా, అన్యాయంగా, వ్యక్తిగతంగా విమర్శలు చేశారన్నారు. తనపై అనవసరంగా నోరు పారేసుకున్న నాయకులకు తప్పకుండా సమాధానం చెబుతానని వార్నింగ్ ఇచ్చారు. గత ఐదేళ్లలో అడ్డగోలుగా దోచుకున్న అవినీతి వ్యవహారాన్ని మొత్తాన్ని బయటపెడుతానంటూ హెచ్చరించారు. టైంపాస్ రాజకీయాలు చేయనని.. రాష్ట్రం, ప్రజలకు మంచి జరగాలన్నదే తన ఆకాంక్ష అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.గత వైసీపీ ప్రభుత్వంతో పోల్చుకుంటే కూటమిలో అభివృద్ధి జరుగుతుందనేది వాస్తవమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రధాని మోదీ సహకారంతో ఏపీ అన్ని విధాల అభివృద్ధి చెందుతోందన్నారు. నాలుగో సారి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు కేంద్రం సహకారంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. దేశంలో ఉన్న పారిశ్రామికవేత్తలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారన్నారు. బనకచర్ల ద్వారా గోదావరి నీళ్లు రాయలసీమకు కూడా అందిస్తున్నారని తెలిపారు. మోదీ సహకారం, చంద్రబాబు పట్టుదల వల్ల అనేక ప్రాజెక్టులు పూర్తి అయ్యేలా పనులు వేగవంతంగా జరుగుతున్నాయని వెల్లడించారు. అమరావతి, విశాఖలో మెట్రో రైలు ప్రాజెక్టులు, ఎయిర్ పోర్ట్‌ల ఆధునీకరణ, జాతీయ రహదారుల నిర్మాణం వేగవంతంగా జరుగుతోందన్నారు.

## 'కర్నూలు బస్సు దగ్ధానికి మద్యమే కారణం'

తాడేపల్లి : కర్నూలు బస్సు దగ్ధానికి మద్యమే కారణమన్న సంగతి అందరికీ తెలుసని, కానీ అదే విషయాన్ని సోషల్ మీడియాలో ఎత్తిన వారిపై కూటమి ప్రభుత్వం కేసులు పెడుతుందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుదాకర్‌బాబు విమర్శించారు. ఇప్పుడు ఏకంగా వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలోకి పోలీసులు వచ్చారని, తమ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీహరి నోటీసులు ఇచ్చారన్నారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయం నుంచి మాట్లాడిన సుధాకర్ బాబు.. 'ప్రజలు, ప్రతిపక్షం అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని ప్రభుత్వం నోటీసులతో భయపెట్టాలని చూస్తోంది. ఇలాంటి నోటీసులు, కేసులకు మేము భయపడము, కర్నూలు బస్సు దగ్ధానికి కారణమైన బైకర్లు మద్యం ఎక్కడ తాగారో ప్రభుత్వం ఎందుకు చెప్పటం లేదు?, మృతుని శరీరంలో ఎంత ఆల్కాహాల్ ఉందో రిపోర్టుని ఎందుకు బయట పెట్టలేదు?, రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం, డ్రగ్స్ దొరుకుతోంది, విశాఖలో దొరికిన డ్రగ్స్ వివరాలు హోంమంత్రి ఎందుకు బయట పెట్టటం లేదు?, ఎవరి ప్రభుత్వ హయాంలో డ్రగ్స్ దొరికాయో శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా?, దక్షిణాఫ్రికాకు చెందిన థామస్ అనే వ్యక్తి పుస్తకం మధ్యలో డ్రగ్ పెట్టుకుని వచ్చాడు. ఆయన అక్షయ కుమార్ అనే వ్యక్తికి ఇస్తుండగా ఈగల్ టీమ్ పట్టుకుంది. అదే రోజు ఐదుగురిని అరెస్టు చేశారు. అందులో కూటమి ఎమ్మెల్యేల కుమారులు ముగ్గురు ఉన్నారు.

## రేవంత్ పుట్టినరోజు.. మోదీ, సోనియా, మమత విషెస్

హైదరాబాద్: నేడు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పుట్టినరోజు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డికి ప్రముఖులు పుట్టినరోజు శుభకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా వేదికగా విషెస్ చెబుతున్నారు.తాజాగా సీఎం రేవంత్ రెడ్డికి ప్రధాని నరేంద్ర మోదీ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్‌రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. ఇక, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కూడా తెలంగాణ సీఎంకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఫోన్ చేసి సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ నేతలు రేవంత్‌కు శుభాకాంక్షలు చెబుతున్నారు.

### చంద్రబాబు సర్కార్ కక్ష సాధింపు.. సీదిరి అప్పలరాజుకు నోటీసులు

వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుపై చంద్రబాబు సర్కార్ కక్ష సాధింపు చర్యలకు దిగింది. కూటమి ప్రభుత్వ తప్పిదాలపై గతంలో సీదిరి అప్పలరాజు మీడియాతో మాట్లాడారు. కూటమి సర్కార్ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అప్పలరాజుపై పోలీసులు కేసు నమోదు చేశారు.ఏడాది క్రితం కేసు నమోదు చేసి విచారణ కోసం తాజాగా పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం నాలుగు గంటల మధ్యలో కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌కు హాజరు కావాలంటూ నోటీసులు ఇచ్చారు. 352,353(D)(b),351(2),353(2) దీఎీూ% కింద కేసు నమోదు చేసినట్టు పోలీసులు నోటీసులో పేర్కొన్నారు. పోలీసుల నోటీసులకు స్పందిస్తూ కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌లో విచారణకు అప్పలరాజు హాజరయ్యారు.

# కేటీఆర్, కిషన్ రెడ్డి బ్యాడ్ బ్రదర్స్.. ఏం చేశారో తెలుసా?

అప్పులకు వడ్డీలు కడుతూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ఆ తర్వాత టీడీపీ హయాంలో ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ హయాంలో రాష్ట్రం అభివృద్ధి చెందింది తప్ప.. గత పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు.మెట్రో రైలు, ఔటర్ రింగ్ రోడ్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఇలా చెప్పుకుంటూ పోతే.. హైదరాబాద్‌కు అంతర్జాతీయ గుర్తింపు రావడానికి కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలే అని చెప్పారు. బీఆర్ఎస్‌తో పాటు బీజేపీతో కూడా తెలంగాణకు ఒరిగిందేమీ లేదని అన్నారు. కాళేశ్వరం కట్టి రూ.లక్ష కోట్లు గంగలో కలిపారని అన్నారు. కేటీఆర్ రాజకీయ భవిష్యత్ బాగుండాలనే రాష్ట్రంలో కొత్త సచివాలయం కట్టారు? తప్ప.. రాష్ట్రం కోసం కాదని.. ఈ కొత్త సచివాలయం కట్టాల్సిన అర్జెన్స్ ఏముందే అని అన్నారు. ప్రతిపక్షాలపై నిఘా పెట్టేందుకే కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మించారని విమర్శించారు. పదేళ్లలో తెలంగాణకు ఏం తెచ్చారో కిషన్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. వరదలు వచ్చి నగరం మొత్తం అతలాకుతలం అయినా కూడా కేంద్రం నుంచి కిషన్ రెడ్డి ఒక్క రూపాయి కూడా తేలేదని అన్నారు.ఫూచర్ సిటీని, మెట్రో విస్తరణను, ఎలివేటెడ్ కారిడార్‌ను కుట్రపూరితంగా బ్యాడ్ బ్రదర్స్ అయిన కేటీఆర్, కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. వీరిద్దరిని హైదరాబాద్ ప్రజలు బ్యాడ్ బ్రదర్స్‌లాగే పరిగణిస్తున్నారని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనే లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చామని వెల్లడించారు. రాష్ట్రాన్ని కొల్లగొట్టి కేసీఆర్ కుటుంబం వేల కోట్లు సంపాదించింది.. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు అక్రమ సంపాదనతో ఫామ్‌హౌజ్‌లు నిర్మించుకున్నారని ఆరోపించారు. నిరుద్యోగులను కూడా పదేళ్ల పాటు ఎంతో ఇబ్బంది పెట్టారని అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఏడాదిలోనే 70 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. ఉద్యోగాల మీద కూడా తప్పుడు ప్రచారం చేస్తారని.. బహిరంగంగా ఎల్బీ స్టేడియంలో ఇచ్చామని అన్నారు. కేసీఆర్ తెలంగాణకు చేసింది ఒక్కటే.. తెలంగాణలో డ్రగ్స్, గంజాయి కల్చర్ పెంచడం అన్నారు. కంటోన్మెంట్‌లో రూ.5 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేశాం.. రేపు జూబ్లీహిల్స్‌లో కూడా అద్భుతమైన కార్యక్రమాలు చేపట్టబోతున్నామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్, బీజేపీలు రెండూ కలిసి కుట్రపూరితంగా అభివృద్ధిని అడ్డుకుంటున్నాయి కాబట్టే.. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను గెలిపించాలని బలంగా కోరుతున్నాని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేటీఆర్ అనే ఒక విషపురుగుకు కిషన్ రెడ్డి ఎందుకు లొంగిపోయాడో తెలియడం లేదని కీలక వ్యాఖ్యలు చేశారు.ఫీజు రీయింబర్సుమెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఉన్నత విద్యాసంస్థలు చేపట్టిన బంద్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. అడ్డగోలుగా ఫీజులు పెంచుకుని వచ్చి రీయింబర్సుమెంట్ అడుగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విడతల వారీగా బకాయిలు చెల్లిస్తామని తెలిపారు. తమ హయాంలోని బకాయిలు ముందుగా చెల్లిస్తామని, విద్యార్థుల జీవితాలతో మాత్రం ఆటలు ఆడవద్దని విజ్ఞప్తి చేశారు.బకాయిలు ఈరోజు కాకుంటే రేపు వస్తాయని, కానీ కాలేజీలు బంద్ పెడితే విద్యార్థులు కోల్పోయిన సమయం తిరిగి వస్తుందా? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులకు ఇబ్బంది లేదని అన్నారు. అన్ని వర్గాలను సమన్వయం చేసుకుంటూ వెళ్లాలని అన్నారు. రాష్ట్రానికి నెలకు రూ. 18 వేల కోట్ల ఆదాయం వస్తోందని, వేతనాలు, వడ్డీలు, ఇతర ఖర్చులు పోను మిగిలేది రూ. 5 వేల కోట్లే అన్నారు.ఈ ఆదాయంతో రాష్ట్రాన్ని ఎలా నడపాలో చెప్పండని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలేజీలను బంద్ చేయించిన వారితో చర్చించడానికి ఏముంటుందని ముఖ్యమంత్రి అన్నారు. ఏ కాలేజీ ఎంత డొనేషన్ వసూలు చేస్తుందో తనకు తెలుసని అన్నారు. కాలేజీలు నిబంధనలు పాటించాలని అన్నారు. ఇష్టానుసారం ఫీజులు పెంచుకుంటూ పోతే ఎలా అని ప్రశ్నించారు.విద్య వ్యాపారం కాదని, సేవగా భావించాలని సూచించారు. రాజకీయ నేతలు అండగా ఉన్నారని విద్యార్థులతో ఆడుకోవద్దని హెచ్చరించారు. కాలేజీలకు అనుమతుల విషయంలో ఎన్నో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని ఆరోపించారు. కాలేజీల యజమానులు ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేస్తారా? అని నిలదీశారు. ఆర్. కృష్ణయ్య కూడా వారి ఉచ్చులో పడ్డారని విమర్శించారు. ఆర్. కృష్ణయ్య, మంద కృష్ణ మాదిగ ముందుకొస్తే వారి చేతికే చిట్టా ఇస్తానని అన్నారు.

# చేసింది చెప్పుకోలేం... అదే మన బలహీనత!

ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు.కళ్యాణదుర్గంలో భక్త కనకదాస 538వ జయంతి సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్త కనకదాస విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. అనంతరం మంత్రి లోకేష్ మాట్లాడుతూ... తెలుగుదేశం అంటేనే బీసీల పార్టీ అన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలు అన్ని విధాలుగా టీడీపీకి అండగా నిలిచారన్నారు. ఇప్పుడు మేము బీసీలను బలోపేతం చేయడానికి అన్నివిధాలుగా కృషిచేస్తున్నామని ప్రకటించారు. మహా భక్తుడు కనకదాస జయంతి సందర్భంగా భక్త కనకదాస విగ్రహావిష్కరణ చేయడం, కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించడం తన జీవితంలో మార్చిపోలేని రోజుగా అభివర్ణించారు. ఒకే రోజు మూడు పండుగలను కురుబ సోదరులతో కలిసి జరుపుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నామనన్నారు.భైరవానితిప్ప ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది టీడీపీ, పూర్తిచేసేది కూడా టీడీపీనే అని మంత్రి లోకేష్ కుండబద్ధలు కొట్టారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తామన్నారు. కరువుసీమలో కార్ల పంట పండించిన చరిత్ర టీడీపీదన్నారు. నిరుద్యోగ యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించేందుకు ఇప్పుడు పరిశ్రమలు తెస్తున్నామన్నారు. జిల్లాలో హార్టికల్చర్ కు సాయం అందిస్తామన్నారు. తలసరి ఆదాయంలో 5వ స్థానంలో ఉన్న జిల్లాను 3వ స్థానంలోకి తీసుకొస్తామన్నారు.ఉమ్మడి అనంతపురం జిల్లాకు తమ కుటుంబం రుణపడి ఉంటుందని మంత్రి అన్నారు. ఎన్టీఆర్ ను 3సార్లు శాసనసభకు పంపించింది కూడా అనంతపురమేనని గుర్తు చేసుకున్నారు. తన మామ నందమూరి హరికృష్ణ ఒకసారి గెలిపించారు, మరొక మామ బాలకృష్ణను మూడుసార్లు గెలిపించి శాసనసభకు పంపిన గొప్పనేల అనంతపురం అని కొనియాడారు. ఈ నేలకు తాము ఎంతచేసినా తక్కువేనన్నారు. తమ జీవితాంతం అనంతపురంవాసులకు రుణపడి ఉంటామన్నారు. అనంతపురం అంటే టీడీపీ, టీడీపీ అంటేనే అనంతపురం అని నినదించారు. టీడీపీని కురుబలు గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటూ వస్తున్నారు. కురుబలకు రాజకీయంగా, ఆర్థికంగా స్వాతంత్ర్యం వచ్చింది టీడీపీతోనే. కురుబ సోదరులు మొదటి నుండి తెలుగుదేశం పార్టీకి అండగా ఉన్నారు.2019 నుంచి 2024 వరకు చీకటి రాజ్యంచూశామని మంత్రి లోకేష్ అన్నారు. మన బిడ్డలపై పెట్రోలు పోసి తగులబెట్టారని, బీసీ సోదరుల్లో తిరుగుబాటు వచ్చిందని గుర్తు చేశారు. 94శాతం సీట్లతో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారన్నారు .అసెంబ్లీ సాక్షిగా నా తల్లిని అవమానించిన వారిని, అక్రమ కేసులో తన తండ్రిని ఇరికించి 58 రోజులు జైలులో పెట్టినవారిని వదిలే ప్రసక్తేలేదని మంత్రి లోకేష్ అన్నారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కార్యకర్తల కష్టం, సీనియర్ల త్యాగాలతోనే టిడిపి ఎదిగిందన్నారు. కార్యకర్తలే పార్టీ అధినేతలని పునరుద్ఘాటించారు. కార్యకర్తల సంక్షేమం కోసం రూ.135 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. అహంకారమనే పదాన్ని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తొలగించుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం సహకారం, అన్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అండతో రాష్ట్రాభివృద్ధి చేస్తున్నామన్నారు. రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు చూసి కర్ణాటక రాష్ట్రం షేక్ అవుతోందని వ్యాఖ్యానించారు. నాయకులు, కార్యకర్తలు ఎవ్వరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని టిడిపి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి భరత్, ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.గత 16 నెలల పాలనలో ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, కార్యకర్తలంతా క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకం కావాలని మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అధికారంలోకి వచ్చాక మనం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో నిర్వహించిన 'ఉత్తమ కార్యకర్తల సమావేశం'లో లోకేశ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక కేసులు, దాడులను ఎదుర్కొని పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించి గౌరవించేందుకే ఈ సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

# వారి రాకతో రాష్ట్ర ఖజానాలోకి రూ.వేల కోట్లు వచ్చాయి

ఆయన ఉత్తరప్రదేశ్ లోని తన సొంత నియోజకవర్గం వారణాసి లో పర్యటిస్తున్నారు.ఈ సందర్భంగా నాలుగు వందే భారత్ రైళ్ల ను ప్రధాని ప్రారంభించారు. దీంతో బనారస్-ఖజురహో, లఖ్‌నవూ- సహరన్‌పుర్, ఫిరోజ్‌పుర్- ఢిల్లీ, ఎర్నాకుళం- బెంగళూరు మార్గాల్లో ఈ రైళ్లు పరుగులు పెట్టనున్నాయి.ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల అభివృద్ధిలో మౌలిక సదుపాయాలు కీలక పాత్ర పోషించాయని అన్నారు. ఒక నగరానికి మెరుగైన కనెక్టివిటీ వచ్చిన వెంటనే ఆ నగరం అభివృద్ధి బాట పడుతుందని అన్నారు. మౌలిక సదుపాయాలు అంటే కేవలం పెద్ద వంతెనలు, హైవేలు మాత్రమే కాదని అన్నారు. ఇక తీర్థయాత్రలు మనిషిలోని మనస్సాక్షిని మేల్కొలపడానికి మార్గని పేర్కొన్నారు. ఇవాళ ప్రారంభించి వందే భారత్ రైళ్లు కేవలం పుణ్యక్షేత్రాలను మాత్రమే కలిపేవి కాదని.. అభివృద్ధిని కూడా వేగవంతం చేస్తున్నాయని ఆశాభావం వ్యక్తం చేవారు. గత 11 సంవత్సరాల్లో ఉత్తరప్రదేశ్‌లో జరిగిన అభివృద్ధి పనులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఎంతగానో బలోపేతం చేశాయని అన్నారు. గతేడాది 11 కోట్ల మంది భక్తులు బాబా విశ్వనాథ్ దర్శనం చేసుకున్నారని, 6 కోట్ల కంటే ఎక్కువ మంది రామ్‌లల్లా దర్శనం చేసుకున్నారని తెలిపారు. వారి రాకతో రాష్ట్ర ఖజానాలోకి రూ.వేల కోట్లు వచ్చాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.బ్రిటీష్ అరాచక పాలన సమయంలో దేశాన్ని ఒక్కటి చేసిన 'వందేమాతరం' గేయం పుట్టి 150 ఏళ్లు గడిచిన సందర్భంగా దేశవ్యాప్తంగా వేడుకలు జరిగాయి.ఈ క్రమంలోనే న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. వందేమాతరం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రత్యేక స్టాంపు, తపాలా బిళ్లను ఆయన విడుదల చేశారు. స్వాతంత్ర్య పోరాటానికి స్ఫూర్తినివ్వడంతోపాటు ఇప్పటికీ దేశ ఐకమత్యం, గౌరవాన్ని ప్రతిబింబించే ఈ గేయాన్ని సెలబ్రేట్ చేసుకుంటూ వచ్చే ఏడాది నవంబరు 7 వరకు వేడుకలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.ఇదొక చారిత్రకమైన రోజని, దేశంలోని కోట్లాది మంది ప్రజల్లో కొత్త ఉత్సాహం నింపుతుందని ప్రధాని మోదీ అన్నారు. భారతదేశం అనే సిద్ధాంతం, స్వతంత్రంగా జీవించాలనే ఆలోచనే 'వందేమాతరం' గేయానికి స్ఫూర్తి అని ఆయన చెప్పారు. భారతీయులను బానిసలుగా చూసే రోజుల్లో.. దేశ స్వాతంత్ర్యానికి 'వందేమాతరం' గేయం ఒక గర్జనగా మారిందని వివరించారు. తన బిడ్డలకు స్వేచ్ఛ ఇచ్చేందుకు, వారిని బంధించిన సంకెళ్లను భరతమాత తొలగించిందని మోదీ పేర్కొన్నారు.అయితే బంకించంద్ర ఛటర్జీ రాసిన ఈ గేయంలో కొన్ని ప్రధాన పంక్తులను నెహ్రూ హయాంలోని కాంగ్రెస్ తొలగించిందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ విమర్శించారు. 1937 ఫైజాబాద్ సెషన్‌లో ఈ అద్భుతమైన గేయాన్ని కాంగ్రెస్ ముక్కలు చేసి, దేశ విభజనకు బీజాలు వేసిందని ఆరోపించారు. ఇలాంటి అన్యాయం చేయాల్సిన అవసరం ఏముందన్న ఆయన.. ఇప్పటికీ దేశానికి అలాంటి విభజించే సిద్ధాంతాలు సవాళ్లుగానే ఉన్నాయన్నారు. ఇప్పటికీ ఈ గేయం దేశానికి స్ఫూర్తినిస్తూనే ఉంటుందని చెప్పారు. భరతమాతకు 140 కోట్ల మంది సంతానం, 280 కోట్ల చేతులున్నాయని, వీరిలో 60 శాతం యువతేనని చెప్పిన ఆన.. భారత్‌కు ఏదీ అసాధ్యం కాదని ప్రకటించారు.వందేమాతరం గేయం నుంచి కొన్ని భాగాలను తొలగించిన భారతదేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ 'చారిత్రక పాపం' చేశారని బీజేపీ నేత సీఆర్ కేశవన్ విమర్శించారు. జాతీయ గీతంగా ఆలపించేందుకు కూడా వందేమాతరం సరిపోదంటూ సుభాష్ చంద్రబోస్‌కు నెహ్రూ లేఖ రాశారని చెప్పారు. మత విశ్వాసాలను బుజ్జగించేందుకు గీతంలోని దుర్గామాత పంక్తులను కాంగ్రెస్ కావాలనే తొలగించిందని ఆరోపించారు.

# రెడ్ బుక్‌కు నేనే కాదు.. నా కుక్క కూడా భయపడదు

మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.తిరుపతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మంత్రి నారా లోకేష్‌కు కక్ష సాధింపు చర్యలు తప్ప రాష్ట్ర అభివృద్ధి తెలియదని అన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. ఆలోచనతో నిర్ణయాలు తీసుకోవాలన్నారు.చంద్రబాబును జైల్లో పెట్టారని కనిపించిన వాళ్లందరినీ జైల్లో పెడతారా అని ప్రశ్నించారు. తాను అన్నింటికీ సిద్ధపడే రాజకీయాల్లో కొనసాగుతున్నానని.. జైల్లో పెట్టుకుంటాడో, దొంగ కేసులు కడతాడో, పోలీసులతో కొట్టిస్తాడో లోకేశ్ ఇష్టమని సెటైర్లు వేశారు. ఇవాళ పవర్ ఉందని పండగ చేసుకుంటే..రాబోయే రోజుల్లో ప్రతిఫలం అనుభవించక తప్పదని అన్నారు. కక్ష సాధించే క్రమంలో లోకేశ్ తన గొయ్యి తనే తవ్వుకుంటున్నాడని ధ్వజమెత్తారు. ఏడాదిన్నర కాలంలోనే కూటమి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ప్రజా వ్యతిరేకత మొదలైం అంబటి రాంబాబు అన్నారు. మంత్రి నారా లోకేష్‌కు కక్ష సాధింపు చర్యలు తప్ప రాష్ట్ర అభివృద్ధి తెలియదని ఆరోపించారు మాజీ మంత్రి అంబటి రాంబాబు. అధికారం శాశ్వతం కాదు.. ఆలోచనతో నిర్ణయాలు తీసుకోవాలి. మీ నాన్నను జైల్లో పెట్టారని నీకు కనిపించిన వాళ్లందరినీ జైల్లో పెడతావా? అని ప్రశ్నించారు.మాజీ మంత్రి అంబటి రాంబాబు తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ..'మంత్రి నారా లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగానికి వైఎస్సార్‌సీపీలో ఏ ఒక్కరూ భయపడరు. మా పార్టీ నాయకులపైన అన్యాయంగా, అక్రమంగా తప్పుడు కేసులు పెట్టి జైల్లో పెడుతున్నారు. అధికారం ఉంది కదా అని తప్పుడు కేసులు పెడతామని చూస్తే దీని ప్రతిఫలం ఖచ్చితంగా అనుభవించక తప్పదు. అధికారం శాశ్వతం కాదు. అధికార మదంతో లోకేష్ ఉన్నాడు. తన తల్లిని అంబటి రాంబాబు అవమానించాడు అంటూ లోకేష్ అబద్ధపు ప్రచారం చేస్తున్నాడు. విచారించుకోండి నేను ఏరోజు ఆయన తల్లిని అవమానించలేదు. మీ నాన్నను జైల్లో పెట్టారని నీకు కనిపించిన వాళ్లందరినీ జైల్లో పెడతావా?. ఎంత మందిని జైలులో పెడతారు?. జైల్లో పెడితే బయటకు రామా.. మీరు ఏమైనా చంపేస్తారా. జైల్లో నుంచి మీ నాన్న చంద్రబాబు బయటకు రాలేదా?. ఏడాదిన్నర కాలంలోనే కూటమి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ప్రజా వ్యతిరేకత మొదలైంది. అన్నీ ప్రజలే చూస్తున్నారు. రాబోయే మూడేళ్లలో మేమంతా ఎలా బలపడతామో మీరే ఊహించుకోండి. కూటమి ప్రభుత్వానికి ఓట్లు ఎందుకు వేశామా అని ప్రజలు ఇప్పుడు బాధపడుతున్నారు. ఏ ఒక్క సంక్షేమ కార్యక్రమం అమలు చేయడం లేదని ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. వైఎస్ జగన్ పర్యటనకు లక్షలాదిగా ప్రజలు స్వచ్ఛందంగా తరలి వస్తున్నారు. ఆయన్ను ఓడించాము అనే బాధతో ప్రజలు ఆయన పర్యటనకు తరలి వస్తున్నారు.మీ రెడ్‌బుక్ బంగాళాఖాతంలో మునగడం ఖాయం. పవన్ కళ్యాణ్.. మీరు 15 ఏళ్లు కాదు జీవితాంతం కలిసే ఉండండి మాకేం నష్టం లేదు. ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రస్థాయిలో పెరిగింది మీరు కలిసి ఉంటేనే మాకు కలదు సుఖం. మేము బలపడతాం. అసెంబ్లీ సాక్షిగా బాలకృష్ణ.. చిరంజీవిని అవమానిస్తే పవన్ కళ్యాణ్ నోరు మెదపలేదు. మీరు పోరాట యోధులు అన్నారు. అన్యాయం జరిగితే సహించరు అన్నారు ఇదేనా?. నువ్వు చెప్తే నమ్మి కాపులందరూ చంద్రబాబుకు ఓటు వేశారు. మీ పోరాట పటిమని గంగలో ముంచేయండి' అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ వ్యవస్థీకృతంగా ఎన్నికల చోరీలకు పాల్పడుతోందని, ఈ నిజాన్ని దేశ యువత (జెన్ జీ) ముందు ఆధారాలతో సహా ఉంచుతానని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలో జరిగిన 'హెచ్-ఫైల్స్' మీడియా సమావేశంలో రాహుల్ మాట్లాడుతూ, "మా దగ్గర చాలా ఆధారాలున్నాయి. ఈ ప్రక్రియను మేం కొనసాగిస్తాం. నరేంద్ర మోదీ ఎన్నికలను ఎలా దొంగిలించి ప్రధాని అయ్యారో జెన్ జీ యువతకు స్పష్టంగా వివరిస్తాం. బీజేపీ ఎన్నికలను దొంగిలిస్తోంది. ఈ విషయంలో ఎలాంటి సందేహం లేదు" అని తీవ్రంగా విమర్శించారు.

## ఎర్రగడ్డలో చేర్పించాల్సిన బాధ్యత జూబ్లీహిల్స్ ప్రజలదే

పేరు కేసీఆర్ నగర్ అనే పేరు పెట్టుకున్నాం.. ఇన్ని ఇళ్లు చూసి అబ్బా కేసీఆర్ ఇంత పెద్ద ఇల్లు కట్టాడా? అని ఆశ్చర్య పోయారట. ఇన్ని రోజులు మంత్రులు వచ్చారా? అని అడిగారు. మాగంటి గోపీనాథ్ భార్య కన్నీళ్లు పెట్టుకుంటే కాంగ్రెస్ నాయకులు దాన్ని కూడా రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ వాళ్ళు చనిపోతే భార్యలు ఏడుస్తారా లేదా? అని ప్రశ్నించారు. ఆ తల్లిని పట్టుకుని దుర్మార్గంగా మాట్లాడారు. ఆలోచన చేయండి.. సిగ్గు లేకుండా ఓట్లు అడుగుతున్నారని అన్నారు.అది ఇస్తాం, ఇది ఇస్తాం అని ప్రలోభాలు చేస్తున్నారు. అన్నం పెట్టిన కేసీఆర్‌ను మర్చిపోతమా? అని అన్నారు. కలలో కూడా కలగనని ఇళ్లలో ఉంటామని అనుకోలేదు.. మీ ఓట్లు ఖాయంగా కేసీఆర్‌కే అని అర్థం అయ్యింది.. మీ బంధువులకు కూడా చెప్పి కేసీఆర్‌కు కారుకు ఓటేయమ్మని చెప్పండి అని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలు రెఫరెండం అని చెప్పే ధైర్యం లేదు.. మంత్రులు జూపల్లి కృష్ణారావుకు, పొన్నం ప్రభాకర్‌కు జూబ్లీహిల్స్ ఓటర్లు చుక్కలు చూపించారు.. ఓటుకు రూ.3వేలు ఇస్తామని కాంగ్రెస్ చెబుతున్నది. తీసుకుని మిగతా రెండేళ్లలో ఇస్తామన్న డబ్బులు కూడా అడగండని చెప్పారు. రూ.2,500 లేదు, మహాలక్ష్మి స్కీమ్ లేదు, తులం బంగారం లేదు, స్కూటీ లేదు.. సిగ్గు లేకుండా మళ్ళీ ఏదో చేస్తా అని రేవంత్ రెడ్డి చెబుతున్నాడని విమర్శించారు. తులం బంగారం అడిగితే ఓ నేత లక్ష దాటింది ఎక్కడ ఇస్తాం అని మాట్లాడుతున్నాడు. మరి అలాంటప్పుడు హామీ ఎందుకు ఇచ్చారని సీరియస్ అయ్యారు. రేవంత్ రెడ్డికి కేసీఆర్ చేసిన అభివృద్ధి కనపడటం లేదంటే.. ఆయన అంధుడు అయినా ఉండాలే.. లేదంటే పిచ్చోడు అయినా అయి ఉండాలి. పిచ్చోడు అయితే జూబ్లీహిల్స్ ప్రజలు ఎర్రగడ్డలో చేర్చాలని సూచించారు. హిందూ అయినా ముస్లిం అయినా కేసీఆర్‌కు ఒక్కటేనని అన్నారు.జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో నిశ్శబ్ద విప్లవం రాబోతుందన్నారు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్‌రావు. జూబ్లీహిల్స్ ఎన్నికల అనేది నాలుగు లక్షల మంది భవిష్యత్తు కాదని, నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల భవిష్యత్ అని స్పష్టం చేశారు. ఈరోజు(శుక్రవారం, నవంబర్ 7వ తేదీ) మీట్ ద ప్రెస్‌లో హరీష్ రావు మాట్లాడారు. 'ఈ అరాచక ప్రభుత్వానికి జూబ్లీహిల్స్ ప్రజలు బుద్ధి చెప్పాలి. ఈ తీర్పు రాష్ట్ర ప్రజలకు మేలు చేకూర్చాలని ప్రజలంతా ఎదురుచూస్తున్నారు. రేవంత్ పాలనలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదు. రాష్ట్రంలో నలుగురు రేవంత్ బ్రదర్స్ మాత్రమే హ్యాపీగా ఉన్నారు. రెండేళ్ల రేవంత్ పాలన అరాచకాలకు జూబ్లీహిల్స్ ప్రజలు చరమగీతం పాడనున్నారు. కేసీఆర్ పాలనలో వికాసం, రేవంత్ పాలనలో విధ్వంసం. ప్రజలు వికాసం కావాలా, వికాసం కావాలా ఆలోచించాలి. రేవంత్ రెడ్డి ఒక బ్లాక్ మెయిలర్. సమాచార హక్కు చట్టం ఉపయోగించి రియల్ ఎస్టేట్, వ్యాపారవేత్తలను బ్లాక్ మెయిల్ చేశాడు.ఫీజు రియంబర్స్మెంట్ రాలేదు అంటే, కాలేజీల మీద విజిలెన్స్ దాడులు, పోలీసులతో దాడులు చేయిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 9,500 కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించింది. రెండేళ్లలో రేవంత్ రెండు రూపాయలు కూడా ఇవ్వలేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కాలేజీలను బందు పెట్టారు. ఆ పిల్లలు జూబ్లీహిల్స్ లో కూడా ఉన్నారు. ఆరోగ్య శ్రీ వైస్సార్ తెచ్చిన పథకం అని గొప్పలు చెప్పడం కాదు.. ఆ పథకం అమలు చేయడం లేదు. ఆసుపత్రులను బెదిరిస్తున్నారు. రూ. 1900 కోట్ల ఆరోగ్య శ్రీ బకాయిలు ఇవ్వలేదు.బకాయిలు అడిగితే అధికారులు, విజిలెన్స్ దాడులు, పోలీసు దాడులు. రాష్ట్రంలో 11 పెద్ద ప్రాజెక్టులు, 13 వేల కోట్ల విలువైనవి చెరువుల్లో కడుతున్నారు, ఆపాలి అని భట్టి గారు అన్నారు. భట్టి ప్రెస్ మీట్,. సీఎం సెటిల్మెంట్. ఉద్యోగ సంఘాలపై ఏసీబీ దాడులు. దేశంలో అత్యధిక డీఏలు పెండింగ్ లో ఉన్న రాష్ట్రం మన తెలంగాణ.

## ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీర్ల దంపతులు



**ఆలేరు నవంబర్ 8. (అఖండభూమి న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దంపతులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి విగ్రహాన్ని బహుమతిగా అందజేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## దోమకొండలు ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు తొలుత పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు పంచుకున్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం స్థానిక దోమకొండ 50 పడకల ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు అనంతరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, మాజీ జెడ్పిటిసి తిరుమల గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆశబోయిన శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు ముదిరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి ,నాయకులు ఐరన్ నర్సయ్య , తాటిపల్లి శ్రీకాంత్, అండెం శంకర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ అంజయ్య , షమ్మీ మద్రి శేఖర్ ,నాగారపు రాములు ,బుర్రి లింగం, బాల్రాజ్ ,నర్సింలు, నేతుల సుధాకర్ ,రాజేందర్ ,మల్లేష్ యాదవ్ ,నహీం, బత్తిని సిద్ధరాములు, వకీల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చొప్పెల్ల గ్రామంలో శివాలయం వద్ద కార్తీకమాసం సందర్భంగా ఈ రోజు భారీ అన్నసమారాధన.



**ఆలమూరు, నవంబర్ 8(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలోని శ్రీ పార్వతి మల్లేశ్వర స్వామివారి ఆలయం వద్ద కార్తీక మాసం సందర్భంగా భక్తులు, దాతలు సహకారంతో ఈరోజు అనగా 09-11-2025 ఆదివారం ఉదయం 11 గంటల నుండి మహా అన్నసమారాధన కార్యక్రమం జరుగుతుంది. ఇక్కడ అన్న సమారాధన కార్యక్రమం మొదలుపెట్టి 12వ సంవత్సరం అని, గతంలో జరిగిన విధంగా అత్యంత ఘనంగా అన్న సమారాధన జరుగుతుందని అందరూ కుటుంబ సమేతంగా ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందుతారని ఆలయ కమిటీ వారు కోరుచున్నారు.

## అటవీ ప్రాంత చెంచు గూడెంలోని ప్రజలకు సరుకులు పంపిణీ



గూడూరి ఎరిక్షన్ బాబు

**యర్రగొండపాలెం నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** రూరల్ డెవలప్మెంట్ సర్వీస్ సొసైటీ వారి సారథ్యంలో ప్రకాశం జిల్లా, దోర్నాల మండల అటవీ ప్రాంత ఆదివాస గూడెంలో మొంథా తుఫాను బాధితుల సహాయార్థం కొర్రప్రోలు గ్రామంలో చెంచులకు సరుకులు పంపిణీ చేసిన యర్రగొండపాలెం నియోజకవర్గం టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు లైట్ ఫర్ బ్లైండ్ సంస్థ ఆర్గనైజర్ స్వర్ణలత కూటమి నాయకులు పాల్గొని పంపిణీ చేయడం జరిగింది

## ఈ అభ్యాస్ ఐఐటీ-ఒలింపియాడ్ అంతర్రాష్ట్ర పోటీ పరీక్షలలో సత్తా చాటిన నలంద విద్యార్థులు










**యర్రగొండపాలెం నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** నలంద హైస్కూల్ విద్యార్థులు ఈ అభ్యాస్ అకాడమీ, హైదరాబాద్ వారు రెండు తెలుగు రాష్ట్రాలలో నిర్వహించిన ఈ అభ్యాస్ ఐఐటీ-ఒలింపియాడ్ అంతర్రాష్ట్ర పోటీ పరీక్షలలో రెండు తెలుగు రాష్ట్రాలనుండి 1000 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ పరీక్షలలో నలంద విద్యార్థులు ఆర్య భట్ట మెంటల్ ఎబిలిటీ టెస్ట్ (ఏ- ఎంఏటి ) నందు రాష్ట్ర స్థాయిలో 100 మార్కులకు గాను 96 మార్కులతో 9వ తరగతి నుండి బి.వరుణ్ రెడ్డి మూడవ ర్యాంకు, 90 మార్కులతో 6వ తరగతి నుండి బి.సౌజన్య మూడవ ర్యాంకు చాణక్య బిజినెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (సి- బిఏటి) నందు 8వ తరగతి నుండి ఆర్ వి శివకుమార్ 96 మార్కులతో మొదటి ర్యాంకు,6వ తరగతి 92 మార్కులతో బి.సౌజన్య మూడవ ర్యాంకు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ మేకల రామకృష్ణారెడ్డి , కరస్పాండెంట్ మేకల పద్మజ ఓబులరెడ్డి ,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పెమ్మ సాయి చంద్రహాస రెడ్డి ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది.

## క్రీడలను ప్రారంభించిన క్యామ....





**హైదరాబాద్ నవంబర్ 8. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం జంట నగరాల శాఖ ఆధ్వర్యంలో దసరా, దీపావళి సమ్మేళనాన్ని పురస్కరించుకొని విక్టరీ ప్లే గ్రౌండ్ లో నిర్వహిస్తున్న క్రీడలకు కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి క్యామ మల్లేశం టాస్ వేసి, క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు శారీర దారుఢ్యం పెరుగుతుందని అన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో పాల్గొని, తమలో దాగివున్న క్రీడా నైపుణ్యాన్ని బయట ప్రపంచానికి చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు...

## గోనేడ మాజీ సర్పంచ్ నీలం వెంకయ్యమ్మ (బేబీ) కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా కిర్లంపూడి నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** కిర్లంపూడి మండలం గోనేడ గ్రామానికి చెందిన కీర్తిశేషులు నీలం సూరిబాబు సతీమణి గోనేడ మాజీ సర్పంచ్ నీలం వెంకయ్యమ్మ (బేబీ) ఇటీవల మరణించడంతో శనివారం గోనేడ లోని వారి స్వగృహంలో బేబీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం వారి కుమారుడు నీలం సురేంద్రను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ఆయన వెంట రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి నీలం శ్రీను, నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు అనుకూల శ్రీకాంత్, తూము కుమార్, గోకాడ సత్యనారాయణమూర్తి, మాదారపు జేజేలు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ముఖ్యమంత్రి పదవికి ప్రతిష్టాత్మకం



**ఆలేరు నవంబర్ 8. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నిక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవికి ప్రతిష్టాత్మకంగా మారిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఓడిపోతే ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న సంక్షేమ పథకాలు ఆగిపోతాయని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉపయోగ జరుగుతుందని చెప్పకనే చెప్పినట్లుగా ఉంది. పోరా హోరీగా జరుగుతున్న జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉపఎన్నికపై ఒక్కొక్కరి అభిప్రాయం ఒక్కోరకంగా ఉంది. కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధిపత్యం కొనసాగుతూ తనకు రాష్ట్రంలో ప్రజాబలం తగ్గలేదని నిరూపించుకునే అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యమంత్రి పదవిని మరింతకాలం కాపాడుకోవాలన్న, మంత్రులను తన అదుపులో పెట్టుకోవాలన్న, తనపై వస్తున్న ఆరోపణలు అబద్ధమని నిరూపించుకోవాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన అవసరం అధికంగా ఉంది. అటు బిఆర్ఎస్ లో గత కొంతకాలంగా మొక్కలు బయటపడుతున్న నేపథ్యంలో పార్టీలో పదవి పంపకాలలో కేసీఆర్ కుటుంబం మధ్యన వచ్చిన విభేదాలు సమస్యపై కేటీఆర్ బిఆర్ఎస్ భవిష్యత్తు నాయకుడు అని నిరూపించుకోవాలన్న జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఊపై ఎన్నిక విజయం బూస్టు లాంటిదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బిఆర్ఎస్ పార్టీలో కేటీఆర్ కు ఉపఎన్నిక చావు రేవో ఉన్నట్లు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. ఏ పార్టీ గెలిచినా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలలో సంస్థగతంగా మార్పులు తప్పవు అని స్పష్టంగా కనిపిస్తోంది. అరాచకానికి పరాకాష్టగా జూబ్లీహిల్స్ ఎన్నిక ప్రచారం జరుగుతుంది. అభ్యర్థుల వ్యక్తిగత జీవితాల నుండి మొదలై రాజకీయ పార్టీల విమర్శల హద్దులు దాటి, ఉన్నత స్థాయిలో ఉన్న నాయకులు సైతం వాడుతున్న పదాలు సిగ్గుచేటు. ఈ చర్చ ప్రక్రియ లేదా దిగజారుడుతనాన్ని ఎవరు మొదలుపెట్టిన హుందాతనంగా వ్యవహరించాల్సిన అధికార పార్టీల నాయకులు కూడా అదే దారిలో నడవడం బాధాకరం. దోచుకోవడం, దాచుకోవడం అనే లక్ష్యంతో పని చేస్తున్న రాజకీయ పార్టీలు ప్రజలకు కిక్కు పంచుతున్నారు తప్ప అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదనే ఆరోపణలు ప్రధానంగా ఉన్నాయి. రాజకీయాలంటేనే నూతన తరాలకు ఓ కే భావన ఏర్పడుతుంది. గెలవడం కొరకు మనుషులుగా దిగజారుద్దని మన తరపున సూచిద్దాం....

# కలెక్టర్ సారు మమ్మల్ని మా సమస్యలను పట్టించుకోండి....!







**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా వేటపాలెం తుఫాన్ కారణంగా కురిసిన భారీవర్షాలతో కాలనీలు మునిగి పోవడంతో వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయతీ పరిధిలోని విగ్నేశ్వర కాలనీ న్యూ కేపాల్ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము అని ఆవేదన చెందుతున్నారు కలెక్టర్ సారు మమ్మల్ని మా సమస్యలను పట్టించుకోండి అని దీనంగా అర్జిస్తున్నారు గత పది రోజులుగా ఇళ్ల చుట్టూ నీరు నిలిచి రోజువారి జీవితం కష్టతరంగా మారిందని వారు వాపోతున్నారు ఇళ్ల చుట్టూ రోడ్లపై నీరు నిలిచి ఉండడంతో దోమల సమస్య పెరిగిందన్నారు చిన్న పిల్లలు వృద్ధులకు దద్దుర్లు దురదలు వంటి చర్మవ్యాధులు వస్తున్నాయని తమ సమస్యల పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ను స్థానికులు వేడుకుంటున్నారు రెండు కాలనీలలో ఉన్న చేనేత కార్మికులు వ్యవసాయ కూలీలు రోజువారి పనులు కూడా లేకపోవడంతో కుటుంబ పోషణ చాలా కష్టంగా ఉందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తుఫాను తర్వాత పంచాయతీ కార్యదర్శి రెవెన్యూ అధికారులు వచ్చి చూసినప్పటికీ పూర్తిస్థాయిలో తమ సమస్యను పరిష్కరించలేదని ఇప్పటికీ నీరు నిలిచి ఉండటం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాము కాలనీలలో పారిశుధ్య పనులు బ్లీచింగ్ నిర్వహించడం లేదని, ఈ విషయాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తహసిల్దార్ దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ పట్టించుకోలేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు.

# సీతపల్లి గ్రామంలో కార్తీకమాసోత్సవాలు

## ఘనంగా పచ్చటి వాతావరణంలో సాంస్కృతిక సందడి









**రంపచోడవరం, నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలంలోని సీతపల్లి గ్రామ సమీపంలో కార్తీక మాసం సందర్భంగా గ్రామ పెద్దలు, మహిళలు, యువత, పిల్లలు కలిసి ఆనందభరిత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించారు. గ్రామ పెద్దలు కలుం గంగరాజు దొర, పండా సత్తిబాబు దొర, వూణెం రామన్న దొర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అద్భుతంగా సాగింది. పచ్చటి చెట్ల మధ్య సేదతీరే వాతావరణంలో గ్రామ ప్రజలు ఆటపాటలతో, భక్తి సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా గడిపారు. మహిళలు ఈ ఉత్సవానికి ప్రధాన ఆకర్షణగా నిలిచి, సాంప్రదాయ పూజలు, దీపాలంకరణలు నిర్వహించి కార్తీక మాసం పవిత్రతను మరింత వెలిగించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు ౦ కలుం వీర్రాజు దొర, బొరగ బాలు దొర, కుంజం అగ్గి దొర,(టీచర్), కొమరం సూర్యరావు దొర, కుంజం సత్యనారాయణ దొర, కుంజం రాజాజీ, కొట్టు వాసు, శారవు అప్పల స్వామి దొర, కొమరం గంగరాజు దొర, మడకం రామన్న దొర తదితరులు. యూత్ ప్రతినిధులు పండా రామదుర్గం, కొమరం రాంబాబు దొర, కాకర నాగు, కొమరం దొరబాబు దొర, పండా చిన్నాల దొర, పండా అబ్బాయి దొర, మడకం కుమారస్వామి దొర, కలుం తమ్మన్న దొర, కే.కిరణ్, కే.భన్ను, కుంజం అగ్గి దొర, కలుం ప్రసాద్ దొర, కలుం మనోజ్ దొర, బొరగ ఈశ్వర్ దొర తదితరులు చురుకుగా పాల్గొని ఉత్సవాలకు ప్రత్యేక శోభను చేకూర్చారు. మహిళలు ఈ సందర్భంగా తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తూ, "ఇలాంటి ఉత్సవాలు మన సంస్కృతిని, ఐక్యతను నిలబెడతాయి" అని పేర్కొన్నారు. కార్తీకమాసం పవిత్రతతో పాటు గ్రామ ఐక్యత ప్రతిబింబించిన ఈ వేడుక విజయవంతంగా ముగిసింది.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించిన రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ

- రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంది ఏడవల్లి





**పాల్వంచ, నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ పట్టణం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో నాయకులు కార్యకర్తల మధ్య ఏడవల్లి కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్క హామీ నీ నెరవేర్చడం జరుగుతుందని ప్రజలు సుభిక్షంగా ఉన్నారని రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ళు అష్ట ఐశ్వర్యాలతో ఆయువు ఆరోగ్యాలతో వర్ధిల్లాలని తెలిపారు. ఈ కార్యక్రమములో ఐ ఎన్ టి యు సి సీనియర్ నాయకులు బాలు నాయక్, ఓ బి సి మండల ప్రెసిడెంట్ కట్ట పట్టణ అధ్యక్షులు చారి,టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పెంకి శ్రీనివాస్,మహిళా నాయకురాలు స్వాతి రెడ్డి,నందిని,నాగేశ్వరావు,హెచ్ మధు,లాలూ నాయక్,తులసి రామ్,సంజీవ్ రెడ్డి, ఇమ్మానియల్,ఆరుద్ర సత్యనారాయణ,చిన్నం శెట్టి రంగారావు,రవి తదితరులు పాల్గొన్నారు.

# సోమవరం గ్రామం లో రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సహాయంగా 25000 ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అందుచేత





**కాకినాడ జిల్లా జగ్గంపేట, ప్రత్తిపాడు నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** జగంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం సోమవరం గ్రామంలో శనివారం ఉదయం కారు ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. తీవ్ర గాయాలు పాలైన నలుగురు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఘటన స్థలానికి చేరుకుని సకాలంలో ఆసుపత్రికి తరలించే ఏర్పాటు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబుకు విషయం తెలియజేసిన వెంటనే చనిపోయిన కుటుంబాలకు మట్టి ఖర్చులు నిమిత్తం 25 వేల రూపాయలు తక్షణ సహాయంగా అందించాలని ఆదేశించడంతో జగ్గంపేట మార్చురీ వద్దకు చేరుకుని చనిపోయిన సోమవరం గ్రామానికి చెందినమోర్తా కొండయ్య కుటుంబానికి 25000 అందించారు. అనంతరం ప్రత్తిపాడు మార్చురీ వద్దకు చేరుకుని చనిపోయిన సోమవరం గ్రామానికి చెందిన మోర్తా ఆనందరావు కుటుంబానికి ఏలేశ్వరం గ్రామానికి చెందిన కాకాడ రాజు కుటుంబానికి 25 వేల రూపాయలు చొప్పున అందజేశారు. అనంతరం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించి జి జి హెచ్ సూపరెంటెంట్ ని కలుసుకుని బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అడప భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, జంపన రవి వర్మ, మంచి కంటి శ్రీను, జ్యోతుల కోటేశ్వరరావు, జంపన చిరంజీవి తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి....



ధాన్యం అమ్మిన రైతుల ఖాతాలలో వెంటనే నగదు ఉద్యమ చేయాలి....

సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు డిమాండ్....

**భువనగిరి నవంబర్ 8. (అఖండభూమి న్యూస్):** గత 30 రోజులకు పైగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాలలో వరి ధాన్యం తీసుకువచ్చి, కొనుగోలు కోసం ఎదురుచూస్తున్న ప్రభుత్వం ధాన్యం కొనుగోలను వేగవంతం చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందని సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ ఆరోపించారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామంలోని ఐకెపి కేంద్రాన్ని సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన నగదును వెంటనే రైతుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. రైతులు ఆరుగలం కష్టపడి, వేలాది రూపాయలు అప్పుచేసి పంటలు పండిస్తే, అధిక వర్షాలతో పంట దెబ్బతిని, ఉన్న కాస్త వరి ధాన్యాన్ని మార్కెట్లోకి తెస్తే కొనే నాధుడే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బస్వాపురం ఐకెపి కేంద్రంలో 100 మందికి పైగా రైతులు ధాన్యాన్ని తెచ్చి 30 రోజులుగా కొనుగోలు కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. రైతులు మార్కెట్కు తెచ్చిన ధాన్యాన్ని నిలువచేసుకోవడానికి సరైన వసతులు లేక పలుమార్లు కురిసిన వర్షానికి ధాన్యం తడిసి రైతులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ధాన్యం నిలువ కోసం ఒక్కొక్క రైతు 10 నుండి 15వేల రూపాయలు ఖర్చు చేసి, దాన్ని అన్ని ఆరబెట్టడానికి, కుప్ప పోయడానికి కూలీల ఖర్చు చేయవలసి వస్తుందని చెప్పారు. ఇంత చేసిన వెంటనే ధాన్యం కొనుగోలు చేసే పరిస్థితి లేదని అన్నారు. బస్వాపురం గ్రామానికి సమీపంలోని ముత్తిరెడ్డిగూడెం, తిమ్మాపురం గ్రామాల నుండి రైతులు దాండియాను తెచ్చి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 30 రోజులు గడిచిన ఒక లారీ లోడ్ మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు చేయడం ఎంతవరకు సమంజసం అని ఈ సందర్భంగా ఆయన అధికారులను ప్రశ్నించారు. మార్కెట్ తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం, అధికారులు తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, ధాన్యం నగదును రైతుల ఖాతాలలో సకాలంలో జమ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతులను జమ చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు దయ్యాల నరసింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ, మండల నాయకులు మద్దేపురం బాల నరసింహ, శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్, మాజీ శాఖ కార్యదర్శిలు ఉడుత కృష్ణ, నారాల చంద్రయ్య, ఉడుత (కొండ్రి) వెంకటేష్, రాసాల నరసింహ, రైతులు గాండ్ల నరసింహ, ఉడుత రామచంద్రం, రాసాలా వీరస్వామి, ఎర్రబోయిన వెంకటేష్, రచ్చ హరినాథ్, బొజ్జ వెంకటేష్, భువనగిరి జమ్మయ్య, రాసాల ధనమ్మ, లలిత, వర్రె వజ్రమ్మ, తదితరులు పాల్గొన్నారు....

# అంతర్ జిల్లా దొంగల ముఠా పట్టివేత..!

రిపైర్ షెడ్ లోని కారును కామారెడ్డి లో దొంగతనాలకు పాల్పడి అపహరించిన నిందితుల అరెస్టు చేసి రిమాండ్ కు తరలింపు..

నిందితులు పోలీస్ ల నుండి ఎప్పటికీ తప్పించుకోలేరు..

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐ.పి.యస్...







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా చిన్నమల్లారెడ్డి గ్రామ శివారులో పాత ఎన్హెచ్ ఎన్ హెచ్ -7 రోడ్డు పక్క ఉన్న ఆటో ఎలక్ట్రికల్ షాపు (రేకుల షెడ్డు) లో గుర్తు తెలియని వ్యక్తులు రేకులను తొలగించి షెడ్ లోపలకి చొరబడి షెడ్డు నుండి కారు, వెహికిల్ స్కాన్నర్స్, బ్యాటరీలు, ఏసి ప్యానెల్ , సీసీటీవీ , డిస్క్ లను దొంగిలించినారని దేవునిపల్లి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాది ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రార%శీ%భిచడం జరిగింది. ఈ కేసు , ఇటీవల దేవునిపల్లి పోలీసు స్టేషన్ , కామారెడ్డి పట్టణ పి ఎస్ ల పరిదిలో జరిగిన కొన్ని దొంగతనాల నేరస్తులను పట్టుకోవడానికి కామారెడ్డి జిల్లా ఎస్పీ యం రాజేశ్ చంద్ర ఐపిఎస్ ఆదేశాలమేరకు కామారెడ్డి ఎ ఎస్పి చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో 1)కామారెడ్డి రూరల్ సిఐ రామన్, 2) సిసిఎస్ సిఐ శ్రీనివాస్, 3) దేవునిపల్లి ఎస్ఐలు రంజిత్ , భువనేశ్వర్, 4) సిసిఎస్ ఎస్ఐ ఉస్మాన్ లలో ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసి సి సి టీవీ కేమరాల ద్వారా , ఇతర సాంకేతిక సమాచారం ఆధారంగా శనివారం గుర్తించారు. నర్సన్నపల్లి కమాన్ దగ్గర మరలా నేరం చేద్దామని అనుమనస్పదముగా తిరుగుతుండగా నిందితులను చాకచక్యంగా పట్టుకొని విచారించగ వారు మన జిల్లాలోని దేవునిపల్లి, కామారెడ్డి, సదాశివనగర్ , భిక్కనూర్ పిఎస్ పరిధిలో నిందితులు చేసిన 15 దొంగతనాలను ఒప్పుకోవడం జరిగింది. నిజామాబాద్ లోని రెంజల్, నిర్మల్ జిల్లాలోని బాసర పోలీస్ స్టేషన్ ల పరిదిలో నేరాలు చేసిన విషయాలు బయటపడ్డ వారిని అరెస్ట్ చేసి కోర్ట్ ముందు హాజరుపరచుతున్నట్లు తెలిపారు.

నిందితుల వివరాలు:

ఏ1) షేక్ రఫీక్ ,

ఏ2) షేక్ ఖాదర్ ,

ఏ3) షేక్ ఖయ్యూమ్ ,

4) బండారి అశోక్ ,

ఏ5) షేక్ అజ్జు ,

స్వాధీనపు వివరాలు: ఒక కారు, 3 బైక్ లు, 2 స్పానర్ లు, 3 ఇనుప రాడ్ లు, ఒక సుత్తె, స్క్రూ డ్రైవర్ టైప్ వెపన్, డీజిల్ క్యాన్, 1 వాహన దయగ్నస్టిక్ స్కానర్, 4 మొబైల్ ఫోన్లు ఆపరేషన్‌ను విజయవంతంగా ముగించడంలో కామారెడ్డి రూరల్ సి.ఐ . రామన్, సి.సి.ఎస్ సి.ఐ శ్రీనివాస్, దేవునిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సైలు రంజిత్ మరియు భువనేశ్వర్, సిసిఎస్ ఎస్ఐ ఉస్మాన్, ప్రవీన్ ఎస్సై (పి పి బి), ఐ టి సెల్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సి.సి.ఎస్ సిబ్బంది కిషన్, రాజవీర్ (హెచ్‌సీ), గణపతి, లక్ష్మీకాంత్, రవి, స్వామి, శ్రీనివాస్, మైసయ్య, శ్రావణ్ కుమార్, రాజేంద్ర కుమార్, అలాగే దేవునిపల్లి పిఎస్ హెచ్‌సీ కృష్ణారెడ్డి, పీసీలు రవికిరణ్, రాము లు చూపిన సమన్వయం, చురుకుదనం నిబద్ధతను జిల్లా ఎస్పీ అభినందించారు.

# పత్తి కొనుగోళ్లలో సిసిఐ కాంక్షలు ఎత్తివేయాలి....



రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి డిమాండ్....

**ఆలేరు నవంబర్ 8. (అఖండభూమి న్యూస్):** అనేక వ్యయ ప్రయాసాలకు ఓర్చి పండించిన పత్తి పంటను కొనుగోలు చేసేందుకు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం సిసిఐని అడ్డుపెట్టుకుని రైతులను ఇబ్బందులకు గురి చేసేందుకు కుట్రలు చేస్తుందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ ఆరోపించారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయి గూడెం గ్రామానికి చెందిన బొడ్డు మహేందర్ పత్తి చేనును ఆయన రైతు సంఘం నాయకులతో కలిసి పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసిఐ విధించిన ఆంక్షలు వెంటనే ఎత్తివేసి, పంటను యధావిధిగా కొనాలని డిమాండ్ చేశారు. పత్తి పంట కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, రైతుల మునగలకు అడ్డంకి గారు తీసుకొచ్చిన కాంక్షలను ఉపసంహరించుకోవాలని కోరారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం సిసిఐ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న పత్తి కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించినప్పటికీ రైతుల భక్తిని కొనుగోలు చేయడంలో ఆసత్వం చేసేందుకు కుట్రలు చేస్తుందని ఆరోపించారు. రైతులను ఇబ్బందులకు గురిచేయాలనే ఉద్దేశంతోనే కొనుగోలు ప్రక్రియను ఆలస్యం చేస్తున్నారని చెప్పారు. పత్తి రైతులను ఇబ్బందులకు గురిచేయాలనే చెడు ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం అనేక నిబంధనలు పెట్టిందని తెలిపారు. పత్తి రైతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఎండనక, వాననక వాతావరణ మార్పులకు తట్టుకొని నకిలీ విత్తనాలు, పురుగు మందులు, ఎరువుల కొలతలు అధిగమించి పంటను పండించిందని వివరించారు. అప్పుడు పాలై పండించిన పత్తి పంటలు విక్రయించి, తమ వమాలను తిరిగి చెల్లించేందుకు పత్తి రైతులు తమ పంటను సీసీఐ మార్కెట్ కేంద్రానికి తెస్తే, మార్కెట్కు తెచ్చే ముందే కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని, ఫేమశాతం 10 లోపే ఉండాలని, ఎకరానికి ఏడుపుంతల వరకే పత్తి కొనుగోలు చేస్తామనే నిబంధనలను తెచ్చి, రైతులను నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు. మన ప్రాంతంలో నేటికీ అనేకమంది రైతుల వద్ద ఆండ్రాయిడ్ ఫోన్లు అందుబాటులో లేవనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అత్యధిక మంది రైతులు ఇతరుల ఫోన్లలో స్లాట్ బుక్ చేస్తుండగా సిగ్నల్ లాంటి సమస్యలు, ఓటిపి సమస్య అడ్డంకిగా వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు కంపాస్ కిసాన్ యాప్ గురించి ఏమాత్రం అవగాహన కల్పించకుండా ప్రభుత్వం, ఈ విధానాన్ని ప్రవేశపెట్టడం దురదృష్టకరమని అన్నారు. ప్రస్తుత సంవత్సరం అకాల వర్షాల వల్ల పత్తి పంట పూర్తిగా తడిసి ముద్దయిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తుఫాన్ వర్షపు వాతావరణ పరిస్థితుల్లో తేమ 10 శాతం రాకపోవడంతో సిసిఐ కేంద్రానికి తెచ్చిన పత్తిని కొనుగోలు కేంద్రం వారు తిరస్కరించడం వలన గత్యంతరం లేక రైతులు తమ పత్తిని తిరిగి ఇంటికి తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఎకరానికి గతంలో 12 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయగా ప్రస్తుతం ఏడిపించ ల వరకే కుదించడం వలన పత్తిని రెండవసారి ఏరిన రైతులు అమ్ముకునే ఆస్కారం లేకుండా పోయిందని అన్నారు. అర్థరహితమైన ఆంక్షలు కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎత్తివేసి, పత్తి రైతుల పైన కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక రాంచరణ్ విధిస్తూ, విదేశాలనుండి పత్తిని మా దేశానికి దిగుమతి చేసుకుంటూ, విదేశీ దిగుమతి పత్తి సుంకాలను తగ్గించి విదేశీ రైతులకు లాభాలు చేకూర్చి, మన దేశ రైతులను నష్టపరిచే విధంగా బిజెపి ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఆరోపించారు. వెంటనే కపాస్ కిసాన్ స్లాట్ బుకింగ్ పద్ధతిని తొలగించాలని డిమాండ్ చేశారు. ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేపట్టి, భీమా శాతాన్ని 20% పెంచాలని ప్రభుత్వానికి సూచించారు. రైతులకు ఇబ్బందులు చేసే ఆంక్షలు ఎత్తివేయకుండా నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రైతాంగని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, రైతు సంఘం మండల కార్యదర్శి పిక్క గణేష్, నాయకులు గ్యార భాస్కర్, పత్తి రైతు బొడ్డు మహేందర్, కవిత, రైతులు దడిగ అంజయ్య, కడకంచి మంగ, నోముల మమత, బండి సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు 16 వరకు చెల్లించకపోతే 17 నుండి వంట బంద్..!

సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్..

జిల్లా మహాసభలో నూతన కమిటీ ఎన్నిక..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** మధ్యాహ్న భోజన కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా మహాసభ ఈరోజు పట్టణంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించారు. నీ మహాసభకు ముఖ్యఅతిథిగా సిఐటియు కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ. కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు వంట చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ లో ఉన్న రెండు కోట్ల 28 లక్షల బిల్లులు వెంటనే చెల్లించాలని గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల 5వ తేదీ లోపు వంట బిల్లులు వేతనాలు చెల్లించాలని కార్మికులందరికీ ఇన్సూరెన్స్ పిఎఫ్ ఈఎస్ఐ యూనిఫారం గుర్తింపు కార్డులో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గత ఆరు నెలలుగా పెండింగ్ బిల్లులు రావాల్సి ఉంటే వాటిని చెల్లించకుండా ఎమ్మెల్యే గారు హెడ్మాస్టర్లు టీచర్లు ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం పెట్టమని ఒత్తిడి చేయడం సరికాదన్నారు ఇప్పటికే అప్పుల పాలైనటువంటి కార్మికులకు మెనూ అమలు చేయడం సాధ్యం కాదని తెలియజేశారు. మధ్యాహ్న భోజన వంట కార్మికుల్లో మెజార్టీ కార్మికులు ఎస్సీ ఎస్టీ బీసీలకు సంబంధించిన పేద కిందిస్థాయి తరగతి ప్రజలు వాళ్ళు ఈరోజు ఈ అప్పుల బాధలు భరించలేక ఇంట్లో ఉన్న సామాన్లు తాళిబొట్లు తాకట్టు పెట్టి బతుకుతెరువు కోసం ఈరోజు వంట కార్మికులుగా కొనసాగుతున్నారు కాబట్టి అధికారులైనా ఎమ్మెల్యే గారైన మానవత దృక్పథంతోని వాళ్ళ బిల్లులు ఇచ్చేందుకు కృషి చేయాలని అప్పటివరకు ఒత్తిడి చేసి వాళ్లను మానసిక వేదన గురిచేసి ఇబ్బందులకు నెట్టకూడదని కోరారు ఈ కార్యక్రమంలో ముదాం అరుణ్ రాజనర్సు మోహన్ దశరథ్ కృష్ణ మరియు వంట కార్మికులు పాల్గొన్నారు మధ్యాహ్న భోజన కార్మిక సంఘం( సి ఐ టి యు)జిల్లా నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షులుగా సరస్వతి కార్యదర్శిగా వెంకటేష్ కోశాధికారిగా వాణి ఉపాధ్యక్షులుగా దుర్గయ్య రాజమణి ప్రమీల సహాయ కార్యదర్శులుగా పరశురాములు సత్తయ్య లావణ్య రజిత ప్రచార కార్యదర్శిగా ఆంజనేయులు మొత్తం 23 మందితో నూతన జిల్లా కమిటీ ఎన్నుకున్నారు.

## ఇచ్చిన హామీలను అమలుచేసి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి.....



**యాదగిరిగుట్ట నవంబర్ 8. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన స్వయంభు శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని 64 సర్వే నెంబర్ నుండి మట్టిని తరలించాలని బిఆర్ఎస్ నాయకులు కర్రె చంద్రశేఖర్ గుర్తు చేశారు. శనివారం నాడు మల్లాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ భూమిలో నుండి మట్టిని కోల్పోయిన రైతులు ఆ భూములలో ప్రస్తుతం వ్యవసాయం లేక, ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రస్తుతం యాదగిరిగుట్ట దేవస్థానంలో స్థానిక ఉద్యోగులకే ఉపాధి అవకాశాలు పొందుతున్నారని తెలిపారు. ఆలయ పునర్నిర్మానం కోసం తమ భూమిలోని మట్టిని అందజేసిన రైతులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దేవస్థానం అధికారులు కృషి చేయాలని డిమాండ్ చేశారు. కొండపైన గల వర్తక కేంద్రాలలో గత 40 సంవత్సరాల నుండి యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన వారే వ్యాపారాలు చేస్తూ, లబ్ధి పొందుతున్నారని చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, మల్లాపూర్ గ్రామానికి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.....

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఆలేరు నేతలు....



**ఆలేరు నవంబర్ 8. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన నవీన్ యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీలలో ఇంటింటికి వెళ్లి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ చేతి గుర్తుపై ఓటు వేసి, గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ గంగమల్ల అశోక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్రాజ్ వెంకటేశ్వరరాజు, నాయకులు గాజుల దశరథ యాదవ్, మోతే తిరుపతి, తదితరులు పాల్గొన్నారు...

## జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**యాదగిరిగుట్ట నవంబర్ 8.(అఖండభూమి న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు సుదుగు జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆలయ ధర్మకర్త పెలిమేల్లి శ్రీధర్ గౌడ్, యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాక అధ్యక్షులు గుండు నరసింహ గౌడ్, నాయకులు సయ్యద్ సలీం, నుటి మురళి, శ్రీరామ్ మూర్తి, మాజీ కౌన్సిలర్ హరీష్, ములుగు నరసింహ, కొన్ని సంజీవ, రామచందర్, గుండ్లపల్లి శ్రీరామ్, రజనీకాంత్, లకన్ బాయ్, జమాల్ బాయ్, మోటుపల్లి నవీన్, వద్దరి గణేష్, దుర్గయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు....



## ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పల్లె

**ఆలేరు నవంబర్ 8. (అఖండభూమి న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా హైదరాబాదులోని ఆయన నివాసంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.....

## జిల్లా కేంద్రానికే పరిమితమైన యువజన ఉత్సవాలు

డివైఎఫ్ఐ ఆరోపణ....





**రామన్నపేట నవంబర్ 8. (అఖండభూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా నిర్వహిస్తున్న యువజన ఉత్సవాలను ఒక జిల్లా కేంద్రానికి మాత్రమే పరిమితం కాకుండా అన్ని మండలాల వారిగా, గ్రామ గ్రామాన నిర్వహించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో జరిగిన డివైఎఫ్ఐ మండల కమిటీ సమావేశానికి మండల అధ్యక్షులు చానకొండ రాము అధ్యక్షత వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యువజన ఉత్సవాల పేరుతో నిధులు కేటాయించి, కేవలం జిల్లా కేంద్రాలలో మాత్రమే నిర్వహించడం వలన గ్రామాలలో ఉన్న నైపుణ్యం కలిగిన క్రీడాకారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో ఉన్న క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు మండల కేంద్రాలలో, గ్రామీణ స్థాయిలో యువజన ఉత్సవాలను జరిపించాలని డిమాండ్ చేశారు. యువజన ఉత్సవాలకు బడ్జెట్ కేటాయింపులో గ్రామీణ స్థాయి వరకు తీసుకువెళ్లాలని ప్రభుత్వానికి సూచించారు. జిల్లా కేంద్రానికే పరిమితం చేస్తే, గ్రామీణ స్థాయి వరకు తీసుకువెళ్లే అవకాశం లేదని అన్నారు. యువజన ఉత్సవాలకు కనీస ప్రచారం చేయకుండా నిర్వహించడం దీనికి సంకేతం అని ప్రశ్నించారు. యువజన ఉత్సవాల నిర్వహిస్తున్న తరుణంలో గ్రామాలలోని యువజన సంఘాలకు ముందస్తు సమాచారం అందిస్తే గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మెట్టు శ్రావణ్, జిల్లా నాయకులు బోడిగే వెంకటేష్, మండల నాయకులు గుండాల అనిల్, తాటిపాముల నవీన్, ఎర్ర బిక్షపతి, మేడి మహేష్, కొమ్ము నరేష్, గట్టు జ్యోతిబసు, కొమ్ము నరేష్, కోనూరు నరేష్, మచ్చ నరేష్, సైదులు, గట్టు సుందర్, తదితరులు పాల్గొన్నారు....

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు....






**ఆలేరు నవంబర్ 8. (అఖండభూమి న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు కట్టెగుమ్ముల సాగర్ రెడ్డి, ఎగ్గిడి యాదగిరి, శ్రీశైలం, కరుణాకర్ రెడ్డి, బాల్దే రాములు, మాజీ సర్పంచ్ చింతకింది మురళి, సత్యం, పిక్క శ్రీను, మెరుగు శ్రీధర్, జెట్ట సిద్ధులు, మాజీ సర్పంచ్ కూల్ల నరసింహులు, కలకుంట్ల లోకేష్, కాసుల భాస్కర్, అంగడి ఆంజనేయులు, ఆలేటి పాండు, వట్టిపల్లి శ్రీను, కుమార్, పాము శివ కుమార్, ఎండి షబ్బీర్, బరిగె శ్రీనివాస్, శివ, గడ్డమీది సాయినాథ్, మోరిగాడి రాము, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కి నాతవరం బిజెపి అధ్యక్షులు సబి కుమార్ స్వామి సన్మానం



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ అయిన తర్వాత మొట్టమొదటిసారిగా అనకాపల్లి జిల్లా నాతవరం మండలం తాండవ జంక్షన్ విచ్చేసిన ఆయన కు నాతవరం మండలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కుమారస్వామి స్వాగతం పలికి ఆయనను సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులకు మండలంలో గల సమస్యలను వివరించి కేంద్ర ప్రభుత్వ పథకాలను గడపగడపకు వెళ్లి వివరించడం జరుగుతుందని తెలిపారు అలాగే మండలంలో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని వాటికి కేంద్ర ప్రభుత్వ పథకాలు మండలంలో ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని ఆయన అన్నారు రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కాకినాడ నుండి పాడేరు వెళు ృ మార్గంలో నాతవరం మండలం తాండవ జంక్షన్ లో ఆగి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు యొక్క అభిప్రాయాలను తెలుసుకొని అనంతరం పాడేరుకు బయలుదేరడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గాదె శ్రీనివాసరావు జిల్లా ఉపాధ్యక్షులు సీరం రెడ్డి సూర్యనారాయణ జిల్లా నాయకులు డాక్టర్ కిల్లాడ సత్యనారాయణ బౌలింగ్ శివ నర్సీపట్నం మండలం కన్వీనర్ బోలిం దొర రూరల్ కన్వీనర్ శ్రీనివాసరావు గవిరెడ్డి త్రినాధ్ లాల వెంకటరమణారావు శివాజీ బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఐ వి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చీదెళ్ళ నాగేశ్వరరావు



**యర్రగొండపాలెం నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐ వి ఎఫ్ )రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా యర్రగొండ పాలెం కు చెందిన ఆధ్యాత్మిక సేవకుడు , కళా విభూషణ్ డాక్టర్ చీదెళ్ల నాగేశ్వరరావు ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై విశ్వాసంతో ఈ పదవి అప్పగించిన అంతర్జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు దూండీ రాకేష్,రాష్ట్ర అధ్యక్షుడు కోనా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి గొంట్ల రామ్మోహనరావు లకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు.

## స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలకు జనసైనికులు సన్నద్ధం కావాలి

జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ సూర్యచంద్ర పిలుపు



**నర్సీపట్నం నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** త్వరలో జరగనున్న స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలకు జనసైనికులు సన్నద్ధం కావాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర పిలుపునిచ్చారు. శనివారం నర్సీపట్నం మున్సిపాలిటీ 8వ వార్డు రామారావుపేటలోని గల జనసేన పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల ముఖ్య నాయకులు, మున్సిపాలిటీ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల త్వరలో జరగనున్న నేపథ్యంలో ఇప్పటి నుంచే పార్టీ శ్రేణులంతా క్రియాశీలకంగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, పార్టీ అధ్యక్షులు, ఉ పముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి స్థానిక ఎన్నికలను కైవసం చేసేందుకు అంతా సిద్ధం కావాలని చెప్పారు. జనసేనకు కేటాయించే స్థానాల్లో విజయం సాధించాలనే పట్టుదలతో పని చేయాలన్నారు. స్థానిక సంస్థల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు కానుకగా ఇవ్వాలని కోరారు. పార్టీకి నష్టం కలిగించే పనులు ఎవరు చేసినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అందరు కలిసికట్టుగా ఉండి పార్టీ అభ్యున్నతి కోసం శ్రమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి, పార్టీ జిల్లా సెక్రటరీలు అల్లాడ సురేష్, పంచాడ హరినాథ్, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, నర్సీపట్నం సీనియర్ నాయకులు, పిఏసిఎస్ డైరెక్టర్ రేగుబళ్ల శివ, మోపాడ సత్యప్రసాద్, వాసం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశీ వస్తువులనే వినియోగించండి

బిజెపి మండల కన్వీనర్ లక్ష్మన్న



**తుగ్గలి నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** దేశంలో తయారు చేస్తున్న వస్తువులను మాత్రమే వినియోగించాలని బిజెపి మండల కన్వీనర్ తెలిపారు. మండల కేంద్రమైన తుగ్గలి లో భారతదేశంలో ఉత్పత్తి చేసినటువంటి బ్యాగులను పంచుతూ వారు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. లక్ష్మన్న మాట్లాడుతూ స్వదేశీ వస్తువులను ఉపయోగించడం వల్ల స్థానికంగా ఉపాధితో పాటు లబ్ధి పొందుతూ దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపించుకోగలమన్న నమ్మకం ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎక్స్ మండల అధ్యక్షుడు లక్ష్మీ స్వామి నాయుడు, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి రాంపల్లి సురేంద్ర, రాంపల్లి రంగయ్య, గిరిగెట్ల మధు, జొన్నగిరి నాగేంద్ర, రాంపురం జోగప్ప తదితరులు పాల్గొన్నారు.

## లోక కళ్యాణార్థం గోకవరం లో లక్ష్మీ గణపతి హోమం కంబాల దంపతుల ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక వైభవం







**గోకవరం, నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం లో సంకష్టహర చతుర్థి పర్వదినం సందర్భంగా గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు %-% శ్రీమతి పద్మావతి దేవి గంగారత్నం దంపతుల ఆధ్వర్యంలో లక్ష్మీ గణపతి హోమం శనివారం ఘనంగా నిర్వహించారు. హోమ కార్యక్రమాన్ని అర్చకులు డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. సమస్త ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రైతులు మంచి పంటలు పండించుకోవాలని, వ్యాపారస్తులు అభివృద్ధి సాధించాలని కోరుతూ లోక కళ్యాణార్థం ఈ హోమం నిర్వహించారని కంబాల శ్రీనివాసరావు తెలిపారు. అతను ప్రతినెలా ఒకసారి ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను కొనసాగిస్తూ సమాజ శ్రేయస్సు కోసం హోమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంలో గురు స్వాములు, అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో హాజరై భక్తి పరవశంగా పాల్గొన్నారు. అయ్యప్ప స్వాముల కోసం ఉదయం వడీ ఏర్పాటు చేసి, అనంతరం మధ్యాహ్నం పలు రకాల వంటకాలతో బిక్ష విందు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, స్థానిక భక్తులు, సిబ్బంది తదితరులు పాల్గొని హోమ మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

# చింతూరు లో ఘనంగా ముగిసిన డా:బీఆర్ అంబేద్కర్ బహిరంగ సభ

?నూతన అధ్యక్ష కార్యదర్శులుగా సాగర్,సుదర్శన్ కుమార్

?ముఖ్య అతిధులుగా విచ్చేసిన లాయర్ సత్యనారాయణ, నాలుగు మండలాల అధ్యక్షులు





**చింతూరు డివిజన్ న్యూస్ రిపోర్టర్ యర్రం కాశి నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** చింతూరు మండల డా:బీఆర్ అంబేద్కర్ కుటుంబ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బహిరంగ సమావేశం ఎర్రంపేట నందు గల ఏఎస్ఆర్ డిగ్రీ కళాశాల నందు లాడే శ్రీనివాసరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి వీఆర్ పురం,కూనవరం మరియు ఎటపాక మండలాల నుండి బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మరియు సంఘ సభ్యులు అదేవిధంగా చింతూరు పరిసరాలలో ఉంటున్న ఎస్సి సామాజిక వర్గానికి చెందిన కుటుంబ సభ్యులు మరియు కుంట,సుకుమా మరియు మోటు సంఘ సభ్యులు దాదాపుగా రెండు వందల మంది సంఘ సభ్యులు ఈ కార్యక్రమానికి విచ్చేసారు. ఈ కార్యక్రమం ముందుగా చింతూరు ప్రధాన కూడలి నందు గల భారత రాజ్యాంగ నిర్మాత డా:బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి సభా ప్రాంగణం అయినటువంటి ఏఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో సమావేశం నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన అడ్వకెట్ అవులూరి సత్యనారాయణ మాట్లాడుతూ ఎస్సి సామజిక వర్గాలపై జరుగుచున్న అవంచనీయ సంఘటనలను ప్రతీ ఒక్కరూ ఖండించాలని,సమాజంలో జరుగుచున్న అన్ని దురాగతాలను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. అనంతరం కూనవరం మండల అధ్యక్షులు కొక్కిరేని రవీంద్ర మాట్లాడుతూ అంబేద్కర్ మహనీయుని ఆశయాలను ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని,ఆనాడు అంబేద్కర్ గనుక రిజర్వేషన్స్ కల్పించకపోతే ఈరోజు సమాజంలో దళితుల పరిస్థితి చాలా దారుణంగా ఉండేదని తెలిపారు. తదనంతరం చింతూరు డా:బిఆర్ అంబేద్కర్ కుటుంబ సంక్షేమ సంఘం (రీ.22/2025) నూతన కమిటీనీ ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతన కమిటీ అధ్యక్షులుగా సాగర్,ప్రధాన కార్యదర్శి ఇంటి సుదర్శన్ కుమార్, సహాయ కార్యదర్శిగా నక్కా విజయరత్నం, కోశాధికారిగా వసంత, గౌరవ అధ్యక్షులుగా గుబ్బల ఆనంద్,సంజయ్, గౌరవ సలహాదారులుగా ఊబా హరవింద్ బాబు,దాసరి సత్యేంద్ర కుమార్,చదలవాడ కృపాకర్,ఉపాధ్యక్షులుగా నక్కా రజనీ కుమార్,మహిళా ఉపాధ్యక్షురాలు నాగమణి,ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులుగా మెల్లెం నాగేంద్ర,యేసు,గంట్ల రమేష్,వెంకట్,కట్టా శ్రీను,చీదరగడ్డ నరేష్,సురేష్,జగదీష్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరంలో కోటి సంతకాల సేకరణలో పాల్గొన్న ముద్రగడ గిరి,ఒమ్మి రఘురాం



ఘన స్వాగతం పలికిన బదిరెడ్డి గోవింద్

**ఏలేశ్వరం, నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** వైసీపీ పార్టీ చేపట్టిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణని నిరసిస్తూ ఏలేశ్వరంలో కోటి సంతకాలు చేపట్టారు. పట్టణ వైసీపీ పార్టీ అధ్యక్షులు శిడగం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ ఇన్ఛార్జ్ ముద్రగడ గిరిబాబు,నియోజకవర్గ పరిశీలకులు ఒమ్మి రఘురాం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి బదిరెడ్డి గోవింద్ నివాసం వద్ద నేతలకు శాలువా కప్పి పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. ఏలేశ్వరం పట్టణ పార్టీ నాయకులు,కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పట్టణ పార్టీ పరిస్థితులపై చర్చించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి,దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఏలేశ్వరం ఒకటో వార్డు నందు స్థానిక నేతల సమక్షంలో కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ప్రజలను నేరుగా కలిసి ప్రభుత్వ వైద్య కాలేజీలను ప్రైవేటీపరం పిపిపి విధానం ద్వారా చేయడాన్ని వివరించి స్థానిక ప్రజల నుండి సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు, ఒమ్మి రఘురామ్ మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం ప్రజలను మోసం చేసే దిశగా పరిపాలన కొనసాగిస్తుందని అన్నారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలారని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు అందుబాటులో వైద్య విద్యను అందించాలని సంకల్పిస్తే,కూటమి ప్రభుత్వం పీపీపీ విధానం ద్వారా చంద్రబాబు బినామీలకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పట్టం కట్టడానికి పనిచేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో ఓటమి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకర రాంబాబు,సామంతుల సూర్యకుమార్,జువ్విన వీర్రాజు,వాగు బలరాం,కోరాడ ప్రసాద్,పేకల జాను,బత్తిన శ్రీను, ఎద్దు నవీన్ రేపాక నవీన్,ఈపి రాము,దేగల చంద్రమౌళి,గుడాల వెంకటరత్నం, సేరు కృష్ణ,పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హుకుంపేటలో అక్రమ నిర్మాణాల జోరు

మొద్దు నిద్రలో రెవెన్యూ శాఖ అధికారులు

ఆక్రమణ దారులపై ఎల్టీఆర్ కేసులు నమోదు చేయాలి.!

షేక్ వహీద్ అక్రమ నిర్మాణంపై అధికారులు ఎందుకు తాత్సారం చేస్తున్నాట్టు.!

-ఆదివాసి గిరిజన సంఘం మండల కమిటీ డిమాండ్.



**అల్లూరి జిల్లా,హుకుంపేట, నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** హుకుంపేట మండల కేంద్రంలో గిరిజనేతరుల అక్రమ నిర్మాణాలు రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతోంది, వాటిని నిలువరించడంలో రెవెన్యూ అధికారులు గానీ పంచాయితీ అధికారులుకాని మెతక వైఖరి అవలంబి స్తున్నారని ఆదివాసి గిరిజన సంఘం హుకుంపేట మండల కమిటీ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం మండల కార్యదర్శి టి.క్రిష్ణరావు,నాయకులు వి. లక్ష్మణావు,ఎస్.హైమావతి మాట్లాడుతూ... గిరిజనేతరులూ చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా కనీసం స్పందించడం లేదు. అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు.కారణంగానే అక్రమ నిర్మాణాలపై ఆదివాసులు గిరిజన సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక ఉద్యమాలకు పూనుకోవాల్సివస్తుందనీ వారు తెలియజేశారు. షేక్ వహీద్ నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం నిలుపుదల చేయడానికి అధికారులు ఎందుకు తాత్సారం చేస్తున్నారని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా వహీద్ నిర్మాణాన్ని ఆపకపోతే అధికారులకు తీవ్ర పరిణామాలు తప్పవని వారు హెచ్చరించారు. 1/70 భూ బదలాయింపు నిషేధ చట్టం ఆదివాసులకు ప్రత్యేక రక్షణ కవచం, అది ఆదివాసుల ఉమ్మడి ఆస్తి, వాటిని కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్క ఆదివాసీ పౌరుడిపై ఉందన్నారు. కొంతమంది రాజకీయ దళారీలు గిరిజనేతరుల ఓట్లకోసం,మరి కొద్దిమంది ఈజీ మనీకి అలవాటుపడ్డ బినామీలుగా మారి స్వప్రయోజనం కోసం యావత్ ఆదివాసిల ఉమ్మడి ఆస్తినీ గిరిజనేతరులకు దారాదత్తం చేస్తు గిరిజన ద్రోహులుగా మిగులుతూ న్నారన్నారు. వీరి మూలానే అక్రమ నిర్మాణాలు జరుగుతుందన్నారు. గిరిజనేతరులతో,అధికారులతో కుమ్మక్కై ప్రశ్నించిన మాపై ఇప్పటికే అనేక అక్రమ కేసులు బనాయించారు, ప్రత్యక్ష దాడులకు తెగబడుతున్నారన్నారు. గిరిజనేతరులు వాటిని ఆసరాగా చేసుకొని విచ్చల విడిగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు అలాంటివారికి బుద్ధి చెప్పడానికి ఆదివాసి సమాజం ఆదివాసీ గిరిజన సంఘనికి మద్దతుగా కలిసి రావాలని పిలుపునిచ్చారు. తక్షణమే షేక్ వహీద్ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సంఘం ఇచ్చిన పిర్యాదులను పరిగణలో తీసుకొని అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిమీద ఎల్టీ ఆర్ కేసులు నమోదు చేయాలన్నారు. లేనిపక్షంలో ఆదివాసులతో పెద్దఎత్తున ఆందోళనలు తప్పవని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి ఆదివాసి గిరిజన సంఘం నాయకులు టీ క్రిష్ణరావు,వి.లక్ష్మణ్ రావు,ఎస్.హైమావతి,డి, క్రిష్ణమూర్తి,పి.లింగమూర్తి,కె. అప్పారావు పాల్గొన్నారు.

# జన జాతియ గౌరవ దివాస్ నీ విజయవంతం చేద్దాం



-బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవిఎన్ మాధవ్



**అల్లూరి జిల్లా,పాడేరు, నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** గిరిజన స్వాతంత్ర్య సమర యోధుడు భగవాన్ బిర్స ముండా జయంతి (జనజాతియ గౌరవ దివాస్ ) నీ అందరూ సమిష్టిగా పని చేసి విజయవంతం చేద్దాం అని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పీవిఎన్ మాధవ్ పిలుపు నిచ్చారు, శనివారం పాడేరు లోని ఎన్జిఒ కార్యాలయం వద్ద జనజాతి గౌరవ దివాస్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజన తెగల పెద్దల సమావేశం లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు, ముందుగా భారత మాత, భగవాన్ బిర్సా ముండా చిత్రపటాల వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి, పూల మాలలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం పాడేరు, అరకు, రంపచోడవరం, పార్వతీపురం నుంచి వచ్చిన వివిధ గిరిజన ఉప తెగల పెద్దలతో భగవాన్ బిర్సా ముండా జయంతి నిర్వహణ గురించి చర్చించి, పలు అభిప్రాయాలను సేకరించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం గిరిజన స్వాతంత్ర సమర యోధులు త్యాగాలు మరువలేనిదనీ అన్నారు, అందులో ప్రముఖులు భగవాన్ బిర్సా ముండా ఆంగ్లయులను ఎదరించి 25 ఏళ్ళకే ప్రాణ త్యాగం చేసారని అన్నారు, గిరిజనులను ఏకం చేసి ఆధ్యాత్మిక మార్గం లో తీసుకు వెళ్లి విదేశీ మూకల ఆగడాలను అరికట్టడం లో సఫలం అయ్యారని పేర్కొన్నారు, వారి త్యాగలను గుర్తించిన గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వం నవంబర్ 15 నీ జనజాతీయ(గిరిజన) గౌరవ దివాస్ గా ప్రకటించి గిరిజన ప్రజల ఆత్మ గౌరవాన్నీ నిలబెట్టారన్నారు, కావున గిరిజన ప్రజల తరుపున నరేంద్ర మోదీ కి ధన్యవాదములు తెలుపుతున్నామని అన్నారు, నవంబర్ 15 న బిర్సా ముండా జయంతి సందర్భంగా 16 వ తేదీన పాడేరు లోని జూనియర్ కళాశాల వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని గిరిజన తెగల ప్రజలు,బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీ శ్రేణులు, ఉద్యోగ, ఉపాధ్యాయ,గిరిజన సంఘాల ను కలుపుకొని భారీ బహిరంగ సభను నిర్వహించుకోవటం కోసం విశేషప్రయత్నం చేస్తున్నాం అన్నారు, రాష్ట్రం లోని ముఖ్య మైన వ్యక్తులు అతిధులుగా పాల్గొంటారని అన్నారు, గిరిజన ప్రజలు అందరూ కలిసి జనజాతీయ గౌరవ దివాస్ నీ నిర్వహించుకుని అదే రోజు భగవాన్ బిర్సా ముండా కాంశ్య విగ్రహ ప్రతిష్ట చేద్దాం అన్నారు, ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్రప్రధాన కార్యదర్శి మట్ట ప్రసాద్,ఎస్టి కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి,ఆంధ్ర వనవాసి కళ్యాణ్ ఆశ్రమం క్షేత్ర సంఘటన కార్యదర్శి తాడేపల్లి రామకృష్ణ, రాష్ట్ర సంఘటన కార్యదర్శి ఆదినారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి,బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పాంగి రాజారావు,రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి, కేతినేని సురేంద్ర మోహన్,మాజీ మంత్రి మణికుమారి,జానపద కలలు, సృజనాత్మక అకాడమీ చైర్మన్ గంగులయ్య, ట్రైకర్ డైరెక్టర్ కూడ కృష్ణ రావు, టూరిజం డైరెక్టర్ కిల్లు రమేష్ నాయుడు,ఎస్టి కమిషన్ సభ్యులు కిల్లో సాయిరాం,వనవాసి కళ్యాణ్ ఆశ్రమం ప్రతినిధులు సన్యాసి నాయుడు, లకే రవీంద్ర పాత్రుడు,వైస్సార్సీపీ మహిళ అధ్యక్షులు కురుస పార్వతమ్మ,జనసేన అరకు నియోజకవర్గం ఇంచార్జి శెట్టి చిరంజీవి, జనసేన నాయకులు శెట్టి ఆనంద్,మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెనుమాక రవికుమార్, బీజేపీ పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ బీజేవైఎం నాయకులు గోపాల పాత్రుడు, పాంగి మత్స్య కొండ బాబు, ఏబీవీపీ నాయకులు అంగనైని ఆనంద్, జేఏసీ జిల్లా చైర్మన్ రామారావు దొర, ముక్కి శేషాద్రి,గిరిజన తెగల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తారు రోడ్డు కోసం నిధులు మంజూరు చేయండి!

కలెక్టర్,పిఓను నిధుల కోసం కలిసిన ఫలితం శున్యం.
-నాగమణి, సిపిఎం,జిల్లా కమిటీ సభ్యులు



**కూనవరం,నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లా,కూనవరం మండలం,పెదఅర్కూర్ పంచాయతీకి చెందిన గండి కొత్తగూడెం గ్రామానికి తారు రోడ్డు కోసం నిధులు మంజూరు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు నాగమణి డిమాండ్ చేశారు.శనివారం సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి తొండ లక్ష్మయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గూడెం కొత్త వీధి పివిటిజి గ్రామానికితారు రోడ్డు నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్,పిఓలకు అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చిన స్పందించకపోవడం దారుణమన్నారు, స్థానిక ప్రజా ప్రతినిధులు సర్పంచ్,ఎంపీటీసీ వినతి పత్రాలు ఇచ్చిన్న ఉన్నత అధికారాలుస్పందిచక పోవడం బాధాకరమన్నారు, గిరిజన మారుమూల గ్రామాలు పై ప్రభుత్వ అధికారులకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం న్యాయమేన అని ప్రశ్నించారు,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మారుముల గిరిజన ప్రాంతాలకు ప్రత్యేక నిధులు కోట్లలో కేటాయి స్తున్నమని చెప్తున్నారని కానీ ఆచరణలో ఎక్కడ కనిపించడం లేదని ఆరోపించారు,పివిటి జి గ్రామమైన గండి కొత్తగూడెం రోడ్డు కి నిధులు ఎందుకు మంజూరు చేయడం లేదని ప్రశ్నించారు, తక్షణమే నిధులు మంజూరు చేయాలని లేదంటే ప్రజా ఉద్యమాలను ఉధృతం చేసి సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, మండల కమిటి సభ్యులు తెల్లం తమ్మయ్య,సీనియర్ నాయకులు ఉయక కన్నయ్య,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గౌరవ డాక్టరేట్ పొందిన కరాటే మాస్టర్ తాండ్రోతు వీర వెంకటరమణ

**కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేటకు చెందిన కరాటే మాస్టర్ డి ఫిట్నెస్ జిమ్ అధినేత తాండ్రోతు వీర వెంకటరమణకు విశాఖపట్నం పబ్లిక్ లైబ్రరీ వారు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. 1986 నుండి కరాటే మాస్టర్ గా సేవలందిస్తూ గవర్నమెంట్ హై స్కూల్ నుండి అన్ని స్కూళ్లలో నేర్పిస్తూ జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి లో కరాటి పోటీల్లో స్టూడెంట్స్ కొన్ని వేల మెడల్స్ సాధించే విధంగా ట్రైనింగ్ ఇచ్చేవారు. 2017 నుండి ఆడపిల్లలకు సెల్ఫ్ డిఫెన్స్ క్లాసులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఇన్చార్జిగా పనిచేస్తూ వస్తున్నారు. 2001లో జిమ్ కోచ్ గా పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్, బాడీ బిల్డింగ్ ఫిట్నెస్ కోచింగ్ ఇస్తూ జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి జాతీయస్థాయి పోటీలకు విద్యార్థులను పంపిస్తున్నారు. 2004 నుండి జూడో ఒలంపిక్ గేమ్ కోచింగ్ ఇస్తూ జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో ప్రతి సంవత్సరం 100కు మంది పైగా జూడో పోటీల్లో కోచింగ్ ఇచ్చి స్టూడెంట్స్ ని పంపిస్తున్నారు. వారు ఎన్నో మెడల్స్ సాధిస్తూ రాష్ట్రంలో ఛాంపియన్షిప్ మన జిల్లాకు రావడమే మనకు గర్వకారణం ఆంధ్ర యూనివర్సిటీలో జూడో బోర్డ్ నెంబర్ గా సేవలందిస్తూ జేఎన్టీయూ యూనివర్సిటీ బోర్డ్ జూడో నెంబర్ గా నన్నయ యూనివర్సిటీ జూడో బోర్డు నెంబర్ గా స్పోర్ట్స్, ఫిట్నెస్ కోచింగ్ తీసుకున్న 100 మందికి పైగా ఈయన విద్యార్థులు గవర్నమెంట్ ఉద్యోగాలు సాధించడం జరిగింది. గత 40 సంవత్సరాలుగా ఎటువంటి ఫీజు తీసుకోకుండా ఉచితంగా కరాటే ,జూడో ,వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ ఉచితంగా నేర్పించి ఎంతోమంది విద్యార్థులు తీర్చిదిద్దిన ఆయన ఇప్పటికీ ఎంతమంది వచ్చినా ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని వీర వెంకటరమణ తెలియజేస్తున్నారు. ఆయనకు గౌరవ డాక్టరేట్ రావడంతో ఆయన ఎన్నాళ్లు చేస్తున్న సేవలకు సరైన గౌరవం దక్కిందని ఆయన సన్నిహితులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.



# వెనుకబడిన కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికి 20వేల కోట్లు నిధులు కేటాయించాలి



జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి
దేవనకొండలో జరిగిన సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సి. రమేష్ డిమాండ్

**దేవనకొండ నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** అత్యంత వెనుకబడిన కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికి 20వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించి, జిల్లాలో పెండింగ్లో ఉన్న వేదవతి, గుండ్రేవుల, %=ఙూ% కుడి కాలువ ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సి.రమేష్, మండల కార్యదర్శి ఎమ్. రామాంజనేయులు లు డిమాండ్ చేశారు. ఈనెల 11వ తేదీన కర్నూలు నగరంలో జరిగే "ఏఐవైఎఫ్ జిల్లా సదస్సు"ను జయప్రదం చేయాలని శనివారం దేవనకొండలో ముఖ్యుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఒకప్పటి ఆంధ్ర రాష్ట్ర రాజధాని ప్రస్తుత పాలకుల నిర్లక్ష్యం వల్ల దేశంలోనే అత్యధిక వెనుకబడిన జిల్లాగా ప్రభుత్వ లెక్కలు చెప్తా ఉన్నప్పటికీ జిల్లా సమగ్ర అభివృద్ధి గురించి పాలకులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఎన్నికలకు ముందు రాజకీయ నాయకులకి సాగునీటి ప్రాజెక్టులు గుర్తొస్తాయి తప్ప అధికారం చేపట్టినాక మర్చిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వైసీపీ ప్రభుత్వ హాయంలో వేదవతి ప్రాజెక్టు కోసం పనులు ప్రారంభించినప్పటికీ గత ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో ప్రాజెక్టు పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వేదవతి, గుండ్రేవుల, ఆర్డీఎస్ కుడి కాలువ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టి 17 నెలలు గడుస్తా ఉన్న ఇప్పటివరకు ప్రాజెక్టుల గురించి పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. జిల్లాలో ఉన్న ప్రజాప్రతినిధులు ప్రాజెక్టులు అడ్డం పెట్టుకొని అధికార పార్టీలోకి మారడానికి, అధికారం చేపట్టడానికి ఉపయోగపడుతుంది తప్ప వాటిని పూర్తి చేయడంలో చిత్తశుద్ధి లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసినప్పటికీ కర్నూలు జిల్లాలో వర్షపు నీటిని ఒడిసి పట్టి సాగునీటిని ఉపయోగించుకోవడానికి సరైన ప్రాజెక్టు లేక ఇప్పటికే జిల్లా పశ్చిమ ప్రాంతంలో వలసలు ప్రారంభమయ్యాయని, కావున పాలకులు మొద్దునిద్ర విడనాడి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడంతో పాటు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల ప్రకారం పత్తికొండలో పూర్తిస్థాయిలో టమోటా జ్యూస్ పరిశ్రమను ఏర్పాటు చేయాలని, ఎమ్మిగనూరులో టెక్స్ టైల్స్ పరిశ్రమను, ఆలూరులో జింకల పార్కును, ఆదోనిలో మూతబడిన పరిశ్రమలను తెరిపించాలని, ఓర్వకల్లు పారిశ్రామిక హబ్ లో ఏర్పాటయ్యే నూతన పరిశ్రమలలో స్థానిక యువతకే 75 శాతం ఉద్యోగ అవకాశాలు ఇచ్చే జీవో విడుదల తేవాలని ఏఐవైఎఫ్ గా డిమాండ్ చేస్తున్నామన్నారు. కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికి 20వేల కోట్లు నిధులు కేటాయించి నూతన పరిశ్రమలు ప్రారంభించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధి ఏఐవైఎఫ్ గా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు శేఖర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణానికి పందిరి రాట

బొండా ఫణీంద్ర రమ్య దంపతులిచే స్వామివారికి పూజలు





**శంఖవరం, నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** శంఖవరంలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవాలకు అంకురార్పణ చేశారు. ఉత్సవాల్లో మొదటి ఘట్టమైన పందిరి రాట ఉత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు చదువుల సాయికుమార్ శర్మ గణపతి పూజతో ప్రారంభించి సాంప్రదాయ బద్ధంగా, శాస్త్రోక్తంగా బొండా ఫణీంద్ర శ్రీమతి రమ్య దంపతుల చేత ఉదయం 10.26 నిమిషాలకు రాట మహోత్సవం జరిపించారు. భక్తులచే పందిరి రాట వద్ద నవధాన్యాలు వేయించారు. సాయి కుమార్ శర్మ ఫణీంద్ర రమ్య దంపతులచే స్వామి,అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. దంపతులు చేత ముత్తైదువులకు తాంబూలాలు ఇవ్వడం జరిగింది. అనంతరం బోండా జగదీష్ శ్రీమతి రాణి శ్రీ దంపతులచే భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ ప్రోత్సాహకులు దాసరి లోవరాజు కనక లక్ష్మీ దంపతులు మాట్లాడుతూ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కరుణామయుడని, ఆ స్వామిని ఆరాధన చేస్తే భక్తులకు శక్తి, ధనాన్ని, ధైర్యాన్ని ఇస్తాడని తెలిపారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి ఉత్సవాల్లో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొండా నాగేశ్వరరావు, లావణ్య, సత్య, అస్మిత, మేకల కృష్ణ,బి. శ్రీను, వెలుగుల రాంబాబు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ ప్రజా ఉద్యమం కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మురళిరాజు




**ప్రత్తిపాడు నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** పాలకొల్లు నియోజకవర్గం పాలకొల్లు వైస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాలకొల్లు నియోజకవర్గం ఇంచార్జ్ గుడాల శ్రీ హరి గోపాల్ రావు (గోపి) ఆదేశాల తో నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళిరాజు అధ్యక్షతన జరిగిన సమావేశాలు ఈ నెల 12వ తారీఖున జరగబోయే మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ ప్రజా ఉద్యమం కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొని నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళిరాజు మాట్లాడుతూ 12వ తారీఖున జరగబోయే మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ ప్రజా ఉద్యమం ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు ను పిలుపునిచ్చారు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ యడ్ల తాతాజీ రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెసు పార్టీ మహిళా విభాగం ప్రదాన కార్యదర్శి, కాకినాడ జిల్లా మహిళా విభాగం ఇన్చార్జి కర్రా జయ సరిత స్టేట్,జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు,ఎంపీపీలు,ఎంపిటీసీలు,సర్పంచులు వివిధ హోదాల్లో ఉన్న ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీవల్లి కార్తికేయ ఆటో కన్సల్టెన్సీ నూతన వ్యాపార ప్రారంభ సంస్థను ప్రారంభించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్





**కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** స్థానిక జేవియర్ సెంటర్ లోగల రాయల్ ఇన్ ఫీల్డ్ షోరూమ్ పక్కన నూతన వ్యాపార సంస్థ శ్రీవల్లి కార్తికేయ ఆటో కన్సల్టెన్సీ షోరూమ్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ హాజరై షో రూమ్ ప్రారంభించారు. విశిష్ట అతిథిలుగా జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, మాజీ మంత్రి తోట నరసింహం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీవల్లి కార్తికేయ ఆటో కన్సల్టెన్సీ వ్యాపారం మరింత అభివృద్ధి పథంలో నడిచి వీరికి లాభాల పంట పండాలని వారు ఆశీర్వదించారు. ఈసందర్భంగా యజమానులు మాట్లాడుతూ శ్రీవల్లి కార్తికే ఆటో కన్సల్టెన్సీలో సెకండ్ హ్యాండ్ అన్ని రకాల బైకులు, అన్ని రకాల కార్లు సరసమైన ధరలకే లభిస్తాయని స్పాట్ ఫైనాన్స్ సౌకర్యం కూడా కలదని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అన్ని పార్టీలకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు, జగ్గంపేట ఏరియా మెకానిక్ సోదరులుపాల్గొన్నారు.

## రూ.1,81,653 ల చెక్కును అందించిన కాకినాడ ఎంపీ



**శంఖవరం, నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండలం ఉద్దండ జగన్నాధపురం గ్రామానికి చెందిన రౌతు గంగరాజుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 1,81,653 ల ఆర్థిక సహాయపు చెక్కును కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ (టీ టైం ఉదయ్) పంపిణీ చేశారు. జిల్లా కేంద్రం కాకినాడలోని ఎంపీ కార్యాలయంలో లబ్ధిదారునికి ఈ చెక్కును శనివారం ఎంపీ అందించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రైల్వే డివిజన్ సంప్రదింపుల కమిటీ సభ్యులు గొర్లి నాగేశ్వరరావు, కాకినాడ పార్లమెంటరీ కమిటీ సభ్యురాలు గౌతు లక్ష్మి పాల్గొన్నట్టు ఈ మేరకు ఎంపీ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.

## జిల్లా స్థాయి ఒకేషనల్ కోర్సులో బాయ్స్ పాఠశాలకు జిల్లా స్థాయి బహుమతి




**కొయ్యూరు, అల్లూరి జిల్లా నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లా పాడేరు లో నిర్వహించిన వోకేషనల్ కోర్స్ జిల్లా స్థాయి స్కిల్ కాంపిటీషన్ లో కొయ్యూరు బాయ్స్ -1 పాఠశాల (బిఎఫ్ఎస్ఐ ) బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్విస్ మరియూ ఇన్సూరెన్స్ కోర్స్ లో జిల్లా స్థాయి ప్రథమ బహుమతి లభించినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి హెచ్. శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బ్యాంకింగ్ సర్విస్ మరియూ ఇన్సూరెన్స్ కోర్స్ వోకేషనల్ టీచర్ మాకిరెడ్డి శ్యామ్ మహేష్ బాబు ఇచ్చిన గైడెన్స్ తో విద్యార్థులకు ఈ జిల్లా స్థాయి ప్రథమ బహుమతి వచ్చినట్టు హెచ్ ఎం తెలిపారు. ఎలెక్ట్రానిక్ అండ్ హార్డ్వెర్ వోకేషనల్ టీచర్ బొడ్డు సిసింద్రీ నాయుడు శిక్షణ తో తదుపరి విధ్యార్థులకు జిల్లా స్థాయి సెకండ్ బహుమతి ధక్కినట్టు హెచ్ ఎం తెలిపారు. ఈ కాంపిటెషన్ లో విజేతలకు అసిస్టెంట్ కలెక్టర్ సాహితీ మరియు జిసిడిఓ కవిత చేతుల మీదుగా ఈ బహుమతులు విధ్యార్థులు పొందినట్టు ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయి సిల్క్ కాంఫీటేషన్ కి (బిఎఫ్ఎస్ఐ) ట్రేడ్ ఎంపిక అయ్యినట్టు హెచ్ ఏం శ్రీనివాసరావు తెలిపారు. తమ పాఠశాల నుంచి పాల్గొన్న విధ్యార్థులకు జిల్లా ,రాష్ట్ర స్థాయి బహుమతులు లభించటం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ఈ విధ్యార్థులను అభినందించారు.

## ఈరోజు ఉదయం అమరావతి నుండి అల్లూరి జిల్లా పాడేరు వెళుతూ డి.ఎర్రవరం మార్గ మధ్యలో ఉన్న హెూటల్ శ్రీ లక్ష్మీ లో రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు శ్రీ పి .వి .ఎన్ ..మాధవ్



**నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** నాథవరం మండల బీజేపీ అధ్యక్షులు సబ్బి కుమార్ స్వామి ఆహ్వానము మేరకు మర్యాద పూర్వకంగా నాయకులను కలిశారు. కలచిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు యెస్ సూర్యనారాయణ నియోజకవర్గ నాయకులు డాక్టర్ కే. సత్యనారాయణ సీనియర్ నాయకులు గాదె శ్రీనివాసరావు లాలం వెంకట రమణా రావు బొలెం శివ జి.త్రినాథ్ కన్వీనర్లు ఎన్. శ్రీను వాసరావు బి.దొర బాబు కార్యకర్తలు పాల్గొన్నారు .

## అక్రమంగా చెరువు గట్టుపై కంకర్ను తవిని వారిపై చర్యలు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల చెర్లోపాలెం గ్రామ రెవెన్యూ పరిధిలో గల చెరువు గట్టుపై ప్రభుత్వ భూములు అక్రమంగా కంకర మరియు ఇసుక తవ్వి నిల్వ ఉంచి న జెసిబి మరియు టాక్టరు సహాయంతో అక్రమంగా నెల ఉంచి రవాణా నిర్వహించిన వారిపై నాతవరం తాసిల్దార్ మరియు చెర్లోపాలెం రెవిన్యూ అధికారి ఇచ్చిన నివేదిక ఆధారంగా నాతవరం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి కోర్టుకు పంపించడం జరిగింది

## కడుపునొప్పి తట్టుకోలేక ఓ యువతి ఆత్మహత్య





**పుల్లల చెరువు నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలంలోని గంగవరం గ్రామానికి చెందిన మేకల రేణుక భర్త బాధరయ్యా, వయస్సు 20 సంవత్సరాలు, కులం యాదవ అను ఆమె ఈ మధ్యకాలంలో తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతున్నట్లు, ఆ నోప్పి భరించలేక 3 వ తేదీన సాయంత్రం 6 గంటల సమయంలో వారి ఇంటిలో ఎలుకల పేస్టు తిన్నట్లు, అనంతరం కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం మొదటగా వినుకొండ లోని చిన్నపరెడ్డి ఆసుపత్రికి తీసుకెళ్లి, అక్కడి నుండి నరసరావుపేటలోని మహాత్మా గాంధీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి మెరుగైన చికిత్స నిమిత్తం తీసుకువెళ్లి చేర్పించగా చికిత్స పొందుతూ .7 వ తేదీన రాత్రి పది గంటల సమయంలో మృతి చెందినట్లు మృతురాలి తల్లి కోటేశ్వరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పుల్లలచెరువు ఎస్ఐ ఎల్.సంపత్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని తెలపడం అయినది.

## ఆలమూరు జనార్ధన స్వామివారిని దర్శించుకున్న ఈదల సత్తిబాబు దంపతులు.




**ఆలమూరు, నవంబర్ 8(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రం ఆలమూరులో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత నవ జనార్ధన స్వామివారి ఆలయంలో ఆలమూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈదల సత్తిబాబు దంపతులు స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈదల సత్తిబాబు దంపతులకు ఆలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు ఆలయ అర్చకులు ఖండవల్లి ప్రభాకరాచార్యులు, అంగర సాయి భగవాన్ ఆచార్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఈదల సత్తిబాబు దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తిబాబు దంపతులకు పండితులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొబ్బా రాంబాబు, చిన్నం సుబ్బలక్ష్మి, డి విజయలక్ష్మి, అయినవిల్లి శ్రీనివాస్, దార దుర్గ భవాని, కట్ట శ్రీనివాస్, సబ్బవరపు రావమ్మా తదితరులు పాల్గొన్నారు.

## ఆది దంపతులకు లక్ష బిల్వార్చన.





**ఆలమూరు, నవంబర్ 8(అఖండ భూమి న్యూస్):** సంవత్సరంలో వచ్చే అన్ని నెలల్లోకి కార్తీక మాసం అత్యంత పవిత్రమైనది. ఈ మాసం అంతా శివుడికి అత్యంత ప్రీతికరం. బ్రహ్మీముహూర్తాన పుణ్యస్నానాలు చేసి శివ ధ్యానంతో పరమశివుని అనుగ్రహం కోసం రుద్రాభిషేకం చేయించి నియమాలు పాటిస్తారు. పరమశివుడికి ప్రీతిపాత్రమైన శివపంచాక్షరి నామాన్ని జపిస్తూ ఓం నమశ్శివాయ అంటూ... వందలాది మంది భక్త జనం ఆధ్యాత్మిక భావనలో మునిగి తేలారు. కార్తీక మాసోత్సవ ప్రత్యేక పూజల్లో భాగంగా ఆలమూరు మండలం మడికిలో వేంచేసియున్న శ్రీ బాలా త్రిపురసుందరి దేవి సమేత శ్రీ సోమేశ్వర స్వామి వారి ఆలయంలో స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావశు నామ సంవత్సర కార్తీక బహుళ తదియ సందర్భంగా శనివారం ఆలయ ప్రధాన అర్చకులు, శైవాగమ పండితులు కాళ్లకూరి కామేశ్వర శర్మ, అయ్యలూరి బ్రహ్మన్న ఆధ్వర్యంలో లక్ష మారేడు బిల్వార్చన భక్తుల మధ్య అత్యంత ఘనంగా జరిగింది. ఉదయం భూతబలి, ఆలయ ప్రదక్షణ, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనము, పంచగవ్యము, మహన్యాస పారాయణ, శ్రీ స్వామివారికి విశేష ద్రవ్యములతో ఏకాదశ రుద్రాభిషేకము, లక్ష పత్రి పూజ, అమ్మవారికి సామూహిక కుంకుమార్చన, అగ్ని ప్రతిష్ఠాపన, రుద్ర, శ్రీసూక్త నవగ్రహ మూల మంత్రహోమములు, మహాపూర్ణాహుతి జ్యోతిర్లింగార్చన శ్రీ స్వామివారికి శాంతి కళ్యాణము నీరాజన మంత్ర పుష్పములు, మహదాశీర్వచనము నిర్వహించారు. సాయంత్రం పంచ నక్షత్ర కర్పూర హారుతులను ఆ ఆదిదంపతులకు ఇచ్చారు. దేదీప్యమాన శోభిత స్వామిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి మద్దూరి శివరామకృష్ణ ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## రాజవరం గ్రామ పంచాయితీలో పలు కుటుంబాలని పరామర్శించిన వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు



**రౌతులపూడి నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి మండలం రాజవరం శివారు దిబ్బపాలెం గ్రామం లో వైసీపీ కో ఆర్టినేటర్ ముద్రగడ గిరిబాబు పర్యటించి నాయుకులు ను, కార్యకర్తలను కలిశారు రాజవరం మాజీ సర్పంచ్ సియ్యాధుల కుశరాజు ను ఇటీవల కాలం లో అనారోగ్యం తో బాధపడటం తో కుశరాజు ను పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు రాజవరం గ్రామానికి చెందిన పదిలం వరహాలబాబు ఇటీవల కాలం లో అనారోగ్యం తో బాధపడటం తో వరహాలబాబు ను పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని భగవంతుణ్ణి ప్రార్ధించారు రాజవరం గ్రామానికి చెందిన దివిలి కుశరాజు ఇటీవల కాలంలో మరణించారు వారి కుటుంబానికి తన ప్రగడ సానుభూతి తెలియజేశారు ఆ కుటుంబానికి ఏ అవసరం వచ్చినా అండగా నేనుంటాను అని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ లక్ష్మి కుమారి రాష్ట్ర వైఎస్సార్సీపీ కార్యదర్శి వాసిరెడ్డి వాసిరెడ్డి జమీలు రౌతులపూడి వైఎస్సార్ సీపీ పార్టీ అధ్యక్షులు సి హెచ్ సత్యనారాయణ రాజవరం సర్పంచ్ తిరుమల వెంకన్నదొర అంకరెడ్డి సతీష్ గంగవరం ఉప సర్పంచ్ పాపారావు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

అఖండ భూమి

ఆదివారం 09-11-2025

## దేవస్థానంలోసాంస్కృతిక కార్యక్రమాలు






**శ్రీశైలం నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగాఎన్. పద్మజ మరియు వారి బృందం హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యకార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో విఘ్నరాజ,భో...శంభో, నమశ్శివాయతే, శివాష్టకం, తదితర గీతాలకు, అష్టకాలకు గగనశ్రీ, మోహన కల్యాణి, హర్షిణి, శ్రావణి, అర్చన శైలజ తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. రెండవ కార్యక్రమములో భాగంగా తనుహన్షిత కూచిపూడి నృత్యాలయం, రాజమండ్రి వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, సిద్ధివినాయక, తాండవనృత్యం, ఓం నమశ్శివాయ తదితర గీతాలకు రత్నకుమారి, దేవి, లావణ్య, రేణుక, పల్లవి, భ్రమరాంబిక, తేజస్వి తదితరులు నృత్య ప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## శ్రీశైలం ఆర్టీసీబస్టాండ్ పరిధిలో పిడిఎసు బియ్యము స్వాధీనం కేసు నమోదు



**శ్రీశైలం నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం,ఆర్టిసి బస్టాండ్ ప్రాంగణంలో పిడిఎస్ బియ్యము తరలించేందుకు సిద్ధంగా ఉన్న ఒంటేరు గురవయ్య, తండ్రి శ్రీను శ్రీను నడిగడ్డ గ్రామము, వినుకొండ మండలము,పల్నాడు జిల్లా కు చెందిన వారిగా వీరుని గుర్తించారుమరియు రెండో వ్యక్తి పోగుల దుర్గా వీరాంజనేయులు తండ్రి పినాగేశ్వరరావు, నడిగడ్డ గ్రామము,వినుకొండ మండలము,పల్నాడు జిల్లా ఇద్దరు వ్యక్తులు శ్రీశైలం నందు పిడిఎసు బియ్యంను తక్కువ ధరకుకొనుగోలుచేసుకొనిసేకరించిన ఒక్కొక్కటి 50 కేజీలు కలిగిన బస్తాలను 14 అనగా 700 కిలోల బియ్యము, పిడిఎసు రైస్ ను అటిసిబస్టాండ్ యొక్క పార్కింగ్ స్థలం వద్ద ఉండగా శ్రీశైలంసీఐ,జిప్రసాదరావుమరియు సిబ్బంది రఘునాథుడు,రంగన్న,నాను నాయక్ మరియు అమర్నాథ్ రెడ్డి స్వాధీన పరుచుకుని కేసు నమోదు వీరినిఅరెస్టు చేయడమైనది. అని సీఐ జి వరప్రసాదరావు తెలిపారు

## మహానంది క్షేత్రంలో జన సైనికుడు కిరణ్ కుమార్ వివాహ మహెూత్సవానికి హాజరైన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి









**మహానంది, శ్రీశైలం నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** మహానందిఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ చింత సురేష్ బాబు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి బోయ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ళ మంజునాథ్ ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన పార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి జనసేనపార్టీ శ్రీశైలంనియోజకవర్గం సమన్వయకర్త,రౌతు అశోక్ కుమార్ మహానంది క్షేత్రాన్ని దర్శించిన అనంతరం పండితులతో వేద ఆశీర్వచనం తీసుకోవడం జరిగిందిజనసేన పార్టీ మహానంది మండలం జన సైనికుడు కిరణ్ వివాహ మహెూత్సవంలో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ చింత సురేష్ బాబు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి బోయ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ళ మంజునాథ్ ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన పార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి జనసేనపార్టీ శ్రీశైలంనియోజకవర్గం సమన్వయకర్త,రౌతుఅశోక్ కుమారుపాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు శ్రీశైలం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులతో కార్యకర్తలతో వీర మహిళలతో ఆత్మీయ సమావేశం .

## బీసీ ఐక్యవేదిక కార్యవర్గ సమావేశంలో నూతన ప్రధాన కార్యదర్శిగా బండి రామకృష్ణ గౌడ్.

రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ..





**రంగారెడ్డి నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం జరిగింది. భవిష్య ప్రణాళిక సమాలోచనలు రాబోవు సంస్థ గత స్థానిక ఎన్నికలు జిహెచ్ఎంసి మున్సిపల్ ఎన్నికల గురించి సుదీర్ఘంగా చర్చించటం జరిగింది అధికారమే అంతిమ లక్ష్యంగా బీసీలు అందరూ ఏకమై ఐకమత్యంతో ఎస్సీ ఎస్టీ మైనార్టీల సహకారంతో బహుజన రాజ్యాధికారం సాధించాలని కార్యవర్గ సమావేశంలో తీర్మానించడం జరిగింది విద్యా ఉద్యోగం ఉపాధి, వైద్యం లక్షలు లక్షల ఖర్చు ఉన్నందున, ఉచిత విద్య ఉచిత వైద్యం కల్పించాలని పేదరిక నిర్మూలనలో భాగంగా రోటి కప్పుడా మఖాన్ ఉపాధి ద్వారా కల్పించాలని ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. కార్యవర్గం సమీకరణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల బిసి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బండి రామకృష్ణ గౌడ్ ని నియమించి, నియామక పత్రాన్ని అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ చేతుల మీదుగా అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యవర్గ సమావేశంలో అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తో పాటు బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ వనపర్తి జిల్లా గొర్రెల మేకల పెంపకం దారుల అధ్యక్షులు మధు యాదవ్, ప్రధాన కార్యదర్శి బండి రామకృష్ణ గౌడ్, అతిథిగా వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డప్పు కొట్టు హరిబాబు, పాములేటి యాదవ్, సినీ ఆర్టిస్ట్ లక్ష్మీనారాయణ యాదవ్ బీసీ కులాల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉపేందర్ రెడ్డి



**ఆలేరు నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా శనివారం నాడు సిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్రెడ్డి హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఇబ్రహీం కు ఇండియన్ హెూటల్ పై ఎందుకు కక్ష కట్టారు

-టీ ఇవ్వకపోతే ఇనుప రాడ్డులతో చితక బాధేటంత కక్ష పెరుగుతుందా..?

-చితక బాధింది ఎంతమంది,కేసు నమోదు అయ్యింది 8 మందిపై..?

-షేక్ సద్దాం హుస్సేన్ ను చితకబాదిన ఇబ్రహీం అనుచరులు..?

-పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఎనిమిది మంది నేరస్తులపై 109(1)-3(5)%ఎఅం% సెక్షన్ల కింద కేసు నమోదు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పోలీస్ స్టేషన్ పరిధిలోని పెర్కిట్ బస్టాండ్ చౌరస్తాలో ఉన్న ఇండియన్ హెూటల్ సుమారు రాత్రి పదిన్నర గంటల సమయంలో హెూటల్ మూసివేసే సమయంలో ఇబ్రహీం టీ కావాలని వచ్చాడు. క్లోజ్ చేసే సమయంలో టీ ఇవ్వడం కుదరదని షేక్ సద్దాం హుస్సేన్ చెప్పడంతో కక్ష గట్టి 15 మంది అనుచరులతో కలిసి ఇనుప రాడ్డు, కర్రలతో దాడి చేయడంతో అందులో పనిచేసే వ్యక్తి షేక్ మొలయ తల పగిలి తీవ్ర గాయాలు కాగా, షేక్ సద్దాం హుస్సేన్, మరొకరికి చేతులు, శరీరాలపై గాయాలయ్యాయి. దీంతో సద్దాం హుస్సేన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఇబ్రహీం అతని అనుచరులపై కేసు నమోదు చేశారు. 15-20 మంది వచ్చి ఇనుప రాడ్డులతో, కర్రలతో దాడి చేసి హెూటల్లోని ఫర్నిచర్ ను ధ్వంసం చేశారని బాధితులు ఆరోపిస్తుంటే, పోలీసులు 8 మంది పై కేసు నమోదు చేశారు.

### దాడి చేసిన దృశ్యాలు సి సి పుటేజీలో లభ్యం

ఇండియన్ హెూటల్ పై దాడి చేసిన దృశ్యాలు సమీపంలోని హెూటల్లోని సీసీ కెమెరాలు రికార్డ్ అయినట్లు తెలిసింది. సి సి ఫుటేజీ లోని దృశ్యాలు పరిశీలిస్తే దాడి చేసింది ఎంతమంది అనే విషయం తెలుస్తుందని, మరికొంతమందిపై కేసులు నమోదు కావచ్చని బాధితులు అంటున్నారు.

# అభివృద్ధి పేరుతో జరుగుతున్న విధ్వాసాన్ని నిలిపివేయాలి

ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు,అధికారులు జేబులో నింపుకోవడం కోసమే రోడ్ల వెడల్పు.

ఇంత జరుగుతున్నా ఎమ్మెల్యే ఎందుకు స్పందించడం లేదు?

నష్టపోయిన బాధితులకు నష్టపరిహారం ఇస్తూ పునరావాసం కల్పించాలని సిపిఎం పార్టీ డిమాండ్.





**బెల్లంపల్లి నవంబర్ 08(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పేరుతో జరుగుతున్న విధ్వాస ప్రాంతాలలో పర్యటించడం జరిగింది. గత 15 రోజుల నుంచి బెల్లంపల్లి పట్టణంలో రోడ్డు వెడల్పు పేరుతో దుకాణాల సముదాయాలను, గృహాలను,టేలలను,తోపుడు బండ్లను కూల్చివేయడం జరిగింది.అదేవిధంగా బస్తీలలో రోడ్డు వెడల్పు పేరుతో కూడా కూల్చివేతల కోసం నోటీసులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ.. బెల్లంపల్లి పట్టణంలో 1994 ప్రాంతంలో లక్ష పై చిలుకు జనాభా ఉన్నప్పుడు చిన్న రోడ్లు ఉన్నాయి,2025 సంవత్సరంలో 56,000 జనాభా మాత్రమే ఉంది.జనాభా తగ్గిన రోడ్డు వెడల్పులు పేరుతో కూల్చివేతలకు పాల్పడడం అంటే ప్రజాధనాన్ని అభివృద్ధి పేరుతో ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు, అధికారులు,కాంట్రాక్టర్లు జేబులు నింపుకునే కార్యక్రమమే తప్ప అభివృద్ధి కాదు.వేలాది మందినీ నిర్వాసితులను చెయ్యడమే అభివృద్ధి అని సీపీఎం ప్రశ్నిస్తున్నాది.వెంటనే కూల్చి వేతలను నిలిపివేయాలని,నష్టపోయిన బాధితులకు నష్టపరిహారం,పునరావాసం కల్పించాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. కూల్చివేతలో నష్టపోతున్నవారు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించడమే వీరు చేసిన నేరమా? అని ఈ సందర్భంగా అడుగుతున్నాం.ఎమ్మెల్యే మీరు ఎందుకు మౌనంగా ఉంటున్నారు.ప్రజలకు సమాధానం చెప్పాలి.తక్షణమే బాధితులతో మాట్లాడి నష్ట నివారణ చర్యలు తీసుకొని,బెల్లంపల్లి కాపాడాలని కోరుతున్నాం.లేకుంటే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి కూడా సిపిఎం పార్టీ సిద్ధమవుతుందని తెలియజేస్తున్నామన్నారు.పట్టణ ప్రజలు తమకు జరిగిన నష్టాన్ని,జరగబోయే నష్టాన్ని ఎదుర్కోవడం కోసం పోరు బాట పట్టాలని సిపిఎం పార్టీ పిలుపునిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో సంకె రవి సిపిఎం జిల్లా కార్యదర్శి, బెల్లంపల్లి మండల,పట్టణ కార్యదర్శులు అబ్బోజు రమణ,గోమసా అశోక్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సామల ఉమ రాణి,దూలం శ్రీనివాస్. నాయకులు చల్లూరి దేవదాసు,దాగం శ్రీకాంత్,ఒడ్డె రవి,దాసరి రాజేశ్వరి,సిడం సమ్మక్క, బొయిరే,వినయ్,మణికంఠ రమాదేవి,సంగి పోషం,ఒడ్డె రవీందర్,మరియు వ్యాపారులు,గృహ వాసులు,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలను ముందు నడపడం ద్వారా అమరవీరుల సమసమాజ కలను నిజం చేద్దాం





సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ....

**భూదాన్ పోచంపల్లి నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** రాజ్య హింస, శత్రువు దాడులలో అసురు బాసిన అమరవీర యోధుల సమసమాజ ఆశయ సాధన కోసం విప్లవాన్ని అంచలంచల విశ్వాసంతో ముందుకు నడిపిద్దామని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మున్సిపల్ కేంద్రంతోపాటు దంతూర్ గ్రామంలో నిర్వహించిన అమరవీరుల సంస్మరణ వారోత్సవాల కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి పగడాల శివ, దంతూరు కార్యదర్శి గోరుగంటి ముత్యాలులు పార్టీ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి తో కలిసి మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం సామ్రాజ్యవాద, బడా కార్పొరేట్ సంస్థల అనుకూల విధానాలను అమలు చేస్తూ, అన్ని వర్గాల ప్రజలపై ఆర్థిక భారాలు మోపుతుందని మండిపడ్డారు. అంబానీ, ఆదానిలకు గులాంగిరి చేస్తూ, కోట్లాది రూపాయల దేశ సంపదను కొల్లగొట్టుకోవడానికి ద్వారాలు తెరిచారని ఆరోపించారు. బిజెపి దేశ, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టే ప్రధాన కర్తవ్యం గా ప్రజలను ప్రజా ఉద్యమాలలోకి తీసుకువచ్చేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముందుగా అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడివయ్య, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, నాయకులు పంజాల మురళి, పోతగాని నరసింహ, పి సతీష్, మోహన్ రెడ్డి, బుచ్చయ్య, పాక లింగస్వామి, పందుల సత్తయ్య, కొత్త బాబు, యాదయ్య, ఎర్ర వెంకటయ్య, డాక్టర్ సైదులు, బోదాస్ యాదగిరి, గంగాధరి అంజయ్య, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే నెలలో స్థానిక ఎన్నికలు!!

50 శాతం రిజర్వేషన్లతోనే..

ఈ నెల 12న కేబినెట్ భేటీలో నిర్ణయం!

వెంటనే రిజర్వేషన్లు ఖరారు

నెలాఖరులోగా ఎలక్షన్ షెడ్యూల్!

నేటి కేబినెట్ సమావేశం వాయిదా..!!




**ప్రతినిధి కురుపాటి గణేష్ నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** వచ్చే నెలలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తున్నది. అందుకనుగు ణంగా కసరత్తును వేగవంతం చేసింది. ఇందులో భాగంగానే ఈ నెల 12న కేబినెట్సమావేశం ఏర్పాటు చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో హైకోర్టు సూచించిన విధంగా 50 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని మంత్రివర్గ భేటీలో అధికారికంగా నిర్ణయం తీసు కోనున్నట్టు సమాచారం. రిజర్వేషన్లు 50 శాతానికి మించొద్దని ఇప్పటికే హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. దీనిని సవాల్ చేస్తూ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లినా లాభం లేకుండా పోయింది. హైకోర్టులోనే తేల్చుకోవాలని సర్వోన్నత న్యాయస్థానం చెప్పడంతో ప్రభుత్వానికి మరో మార్గం లేకుండా పోయింది. దీంతో 50 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించాల్సిన అనివార్య పరిస్థితి నెలకొన్నది.ఎన్నికల సంఘంపై పిటిషన్ రిజర్వేషన్ల విషయంలో న్యాయస్థానం ఆదేశాలను రాష్ట్ర ఎన్నికల సంఘం పాటించడం లేదంటూ. హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. కానీ, అంతకు ముందే ప్రభుత్వానికి ఎన్నికల సంఘం లేఖ రాసింది. కోర్టు సూచించిన విధంగా తమకు రిజర్వేషన్ల జాబితా అందించాలని అందులో పేర్కొంది. కానీ, ప్రభుత్వం ఇంకా తుది నిర్ణయం తీసుకో లేదు. దీంతో సర్కారు డెసిషన్ కోసం ఎన్నికల కమిషన్ ఎదురు చూస్తున్నది.నెలాఖరులోగా ఎన్నికల షెడ్యూల్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ ముగియ గానే 12న కేబినెట్సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పాత విధానంలో (50 శాతం రిజర్వే షన్లతో) ఎన్నికలు నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకోబోతున్నదని అధికార వర్గాల ద్వారా తెలిసింది. కేబినెట్ తీర్మానం అనంతరం పంచాయతీరాజ్ శాఖ రిజర్వేషన్లను మరోసారి కలెక్టర్ ద్వారా ఖరారు చేయనున్నది. అనంతరం ఆ జాబితా ఎన్నికల సంఘానికి అందిస్తారు. ఈ ప్రక్రియ వీలైనంత త్వరగా పూర్తి చేసి ఈ నెలాఖరులోగా ఎలక్షన్ షెడ్యూల్ విడుదలయ్యేలా కసరత్తు జరుగుతున్నది. ఎన్నికలు నిర్వహించేందుకు ఇప్పటికే ఎలక్షన్ కమిషన్ సిద్ధంగా ఉన్నందునా.. రిజర్వేషన్లు ఖరారు చేస్తే వెంటనే షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది. దీంతో వచ్చే నెలలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ఎన్నికలు జరుగు తాయని ప్రభుత్వం ప్రాథమికంగా అంచనాకు వచ్చింది. ఇంకా స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యం చేయడం సరికాదనే ఉద్దేశంతో ఉన్నట్టు సమాచారం. పార్టీ కేడర్ నుంచి ఒత్తిడి, కేంద్రం నుంచి నిధులు ఇలా అనేక విషయా లతో ఎన్నికలు ముడిపడి ఉన్నాయని మెజార్టీ మంత్రులు, ముఖ్యనాయకులు అభిప్రాయపడు తున్నారు. ఈ నేపథ్యంలోనే నేడు జరగాల్సిన కేబినెట్ భేటీని 12వ తేదీకి వాయిదా వేసినట్టు సమాచారం. చట్టప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యం కాకుంటే పార్టీ పరంగా అమలు చేస్తామని ఇప్పటికే కాంగ్రెస్ ప్రకటిం చింది.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో యాదగిరిగుట్ట నాయకులు







**యాదగిరిగుట్ట నవంబర్ 8. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సూచనల మేరకు యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ నాయకులు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని రహమత్ నగర్ 167 వ డివిజన్లో ఇంటింటికి వెళ్లి, నవీన్ యాదవ్ చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంధారపు బిక్షపతి గౌడ్, యాదగిరిగుట్ట తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్, నాయకులు కలకుంట్ల శేఖర్ గౌడ్, గౌలికార్ రాజేష్, ఎండి సలాం, బండ నరసింహ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సీసీఐ ద్వారానే పత్తి కొనుగోలు జరపాలి బీఎస్పీ డిమాండ్

రామన్నపేట బహుజన్ సమాజ్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ నకిరేకంటి నరేష్



**నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ పత్తి కొనుగోలు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారానే రైతుల నుండి పత్తిని కొనుగోలు చేయాలని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) కోరింది దళారులు ప్రైవేటు వ్యాపారుల చేతుల్లో రైతులు నష్టపోకుండా ఉండేందుకు సీసీఐ ద్వారా కొనుగోలు జరపడం అత్యవసరమని బహుజన్ సమాజ్ పార్టీ రామన్నపేట టౌన్ ప్రెసిడెంట్ నకిరేకంటి నరేష్ మాట్లాడుతూ దళారులు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న దళారుల దుకాణాలపై మార్కెట్ కమిటీ అధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు అనుమతి లేకుండా నడుస్తున్న ఇలాంటి దుకాణాల వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలిపారు అలాగే రైతులు పత్తి అమ్మకాలను సంబంధించిన (కాపాస్ కిసాన్) యాప్స్ పూర్తి అవగాహన కలిగి ఉండాలని దీనిపై స్థానిక వ్యవసాయ అధికారులను కోరి రైతులకు అవగాహన కల్పించాలని బీఎస్పీ విజ్ఞప్తి చేసింది పత్తి కొనుగోలు ప్రక్రియ పాదదర్శకంగా రైతులకు మద్దతు ధర లభించే విధంగా జరిగేందుకు ప్రభుత్వ పకడ్బందీ చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రామన్నపేట టౌన్ ప్రెసిడెంట్ నకిరేకంటి నరేష్ కోరారు...

అఖండ భూమి

ఆదివారం 09-11-2025

## ప్రపంచంలో అత్యంత ప్రమాదకరమైన డ్రోన్.. భారత్ దగ్గర ఈ తిరుగులేని ఈ ఆయుధం ఉందా?





భారతదేశం- పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు గణనీయంగా పెరిగాయి. టర్కీ, ఇతర దేశాల ఆయుధాలపై ఆధారపడటం ద్వారా పాకిస్తాన్ భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకుంటోంది. అయితే భారతదేశం వారి డ్రోన్లన్నింటినీ ధ్వంసం చేసింది. ప్రపంచంలో అత్యంత ప్రమాదకరమైన డ్రోన్ ఏదో మీకు తెలుసా? భారతదేశానికి అంత నమ్మదగిన ఆయుధం ఉందా? భారతదేశంలో ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన, ప్రమాదకరమైన డ్రోన్ %పీు%9 రీపర్ ఉందని తెలిస్తే ఆశ్చర్యపోతారు.

**ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన 9 రీపర్ డ్రోన్:**

9 రీపర్ ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన, అధునాతన డ్రోన్‌గా పరిగణిస్తారు. దీనిని అమెరికా నిర్మించింది. శత్రువును పర్యవేక్షించడానికి, గూఢచర్యం చేయడానికి, దాడి చేయడానికి ఉపయోగిస్తారు. ఈ డ్రోన్ చాలా ఎక్కువసేపు, చాలా ఎత్తులో ఎగురుతుంది. అదనంగా ఇది రహస్యంగా, ఖచ్చితత్వంతో శత్రు స్థానాలపై దాడి చేయగలదు. అమెరికాకు చెందిన %పీు%-9 రీపర్ డ్రోన్ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన, ప్రమాదకరమైన డ్రోన్‌గా పరిగణిస్తారు. 9 రీపర్‌ను అమెరికాకు చెందిన జనరల్ అటామిక్స్ ఏరోనాటికల్ సిస్టమ్స్ అభివృద్ధి చేసింది. ఈ డ్రోన్ గురించి అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే దాని శక్తి, పరిధి. 9 రీపర్ దాదాపు 1900 కి.మీ. విమాన పరిధిని కలిగి ఉంటుంది. 50,000 అడుగుల ఎత్తులో ఎగురుతుంది. దీని వేగం గంటకు దాదాపు 482 కిలోమీటర్లు. ఈ డ్రోన్ ఒకేసారి 1800 కిలోల ఇంధనంతో ఎగురుతుంది. అలాగే 1700 కిలోల ఆయుధాలను కూడా మోసుకెళ్లగలదు.

**దీనిని ఎలా నియంత్రిస్తారు?**

9 రీపర్‌ను ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్లు నేలపై కూర్చుని వీడియో గేమ్ లాగా నియంత్రిస్తారు. దీని పొడవు 36.1 అడుగులు. రెక్కల వెడల్పు 65.7 అడుగులు, ఎత్తు 12.6 అడుగులు. దీని బరువు దాదాపు 2223 కిలోగ్రాములు. దీనికి 7 కఠినమైన పాయింట్లు ఉన్నాయి. ఇది 4 114 హెల్‌ఫైర్ క్షిపణులతో సాయుధమైంది. ఇవి ఖచ్చితమైన గాలి నుండి భూమికి దాడులను నిర్వహిస్తాయి. దీనితో పాటు, ఇది రెండు 12 పావ్‌వే లేజర్ గైడెడ్ బాంబులతో కూడా అమర్చబడి ఉంటుంది. ఈ ఆయుధాలు దానిని మరింత ప్రమాదకరంగా మారుస్తాయి.

**భారత్ వద్ద ఈ డ్రోన్ ఉందా?**

అయితే ఈ డ్రోన్ భారత్ వద్ద ఉందా? ముమ్ముందు అవును అనే చెప్పొచ్చు. ఎందుకంటే 9 రీపర్ డ్రోన్ కోసం భారతదేశం అమెరికా మధ్య ఇప్పటికే ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం మొత్తం విలువ దాదాపు రూ.34,500 కోట్లు. డ్రోన్ల నిర్వహణ, మరమ్మత్తు కోసం భారతదేశంలో ఒక ప్రత్యేక సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేశారు. అంటే ఇది భారత్ వద్ద కూడా ఉండనుంది.

## తత్కాల్ టిక్కెట్లు బుక్ కావడానికి సులభమైన మార్గాలేంటో తెలుసా?

భారతీయ రైల్వేలు ప్రతిరోజూ కోట్లాది మంది ప్రయాణిస్తాయి. పండుగల సమయంలో రైలులో ప్రయాణికుల సంఖ్య అనేక రెట్లు పెరుగుతుంది. మీరు ధృవీకరించబడిన టికెట్ పొందడానికి చాలా కష్టపడాల్సి రావచ్చు. కన్ఫర్మ్ టికెట్ పొందడానికి మీకు తత్కాల్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉంది. కానీ తత్కాల్ టికెట్ బుక్ చేసుకోవడం కూడా అంత సులభం కాదు. కానీ చింతించాల్సిన అవసరం లేదు. కొన్ని ట్రిక్స్ గురించి తెలుసుకుందాం. దీని ద్వారా మీరు ఇతరులకన్నా చాలా వేగంగా తత్కాల్ టిక్కెట్లను (తత్కాల్ రైలు టికెట్ నిర్ధారించండి) బుక్ చేసుకోవచ్చు. అలాగే మీరు చాలా సులభంగా కన్ఫర్మ్ టికెట్ పొందుతారు.

**మీ ఇంటర్నెట్ కనెక్షన్‌ను తనిఖీ చేయండి**

రైలులో తత్కాల్ టిక్కెట్లు బుక్ చేసుకునే ముందు మీరు మీ ఇంటర్నెట్ కనెక్షన్‌ను తనిఖీ చేయాలి. తత్కాల్ బుకింగ్‌లో, మీకు సరైన సమయం 1-2 నిమిషాలు దొరకదు. అటువంటి పరిస్థితిలో ఈ సమయంలో మీ ఇంటర్నెట్ కనెక్షన్ డిస్‌కనెక్ట్ అవుతుంటే కష్టం అవుతుంది.

**లాగిన్ అవ్వడానికి సరైన సమయం ఏది?**

తత్కాల్ బుకింగ్ చేయడానికి మీరు సరైన సమయంలో లాగిన్ అవ్వాలి. %ూజ% కోచ్ కోసం తత్కాల్ బుకింగ్ ప్రతి రోజు ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుంది. అలాగే స్లీపర్ కోచ్ కోసం తత్కాల్ బుకింగ్ ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుంది. బుకింగ్ ప్రారంభానికి 2-3 నిమిషాల ముందు మీరు లాగిన్ అవ్వాలి.

**మాస్టర్ జాబితాను సిద్ధం చేయండి**

తన కస్టమర్లకు మాస్టర్ లిస్ట్ అనే ప్రత్యేక ఫీచర్‌ను అందిస్తుంది. దీనిలో వారు బుకింగ్ చేసే ముందు ప్రయాణీకుల అన్ని వివరాలను పూరించవచ్చు. ఇది బుకింగ్ సమయంలో మీ సమయాన్ని చాలా ఆదా చేస్తుంది.

**చెల్లింపును ఉపయోగించండి**

తక్షణ బుకింగ్ సమయంలో మీరు క్రెడిట్ లేదా డెబిట్ కార్డ్‌కు బదులుగా ద్వారా కూడా చెల్లింపు చేయవచ్చు. ఇది మీ సమయాన్ని ఆదా చేస్తుంది.



**టికెట్స్ పొందే అవకాశం:**

మీరు రెండు నగరాల మధ్య ప్రయాణించవలసి వస్తే ఈ స్టేషన్ల మధ్య రైళ్లలో దూర ప్రయాణ రైళ్ల కంటే టిక్కెట్లు పొందే అవకాశాలు పెరుగుతాయని గుర్తించుకోండి. బుకింగ్ సమయానికి ముందు తత్కాల్ టిక్కెట్లు పొందడానికి ఎక్కువ అవకాశం ఉన్న రైళ్లను మీరు ఎంచుకోవాలి.

## వడ్డెరల సంక్షేమమే మా సంకల్పం సీతక్క, పొంగులేటి





వడ్డెరల సంక్షేమమే మా సంకల్పం

సీతక్క, పొంగులేటి

జాతీయ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో

ఘనంగా వడ్డెరల ఆత్మీయ సమ్మేళనం

**హైదరాబాద్, నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బోరబండ జయశంకర్ కమ్యూనిటీ హాల్లో జాతీయ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డెరల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మైనారిటీ శాఖ మంత్రి అజారుద్దీన్, డిప్యూటీ స్పీకర్ రామచంద్రూ నాయక్, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జేరిపాటి జైపాల్, ఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జా ఎఫ్ఫెనెండి, జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ లు హాజరయ్యారు. జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వడ్డెర సమాజానికి సంబంధించిన పలు కీలక డిమాండ్లను వివరించారు. వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చడం, ప్రతి వడ్డెరకు ఉచిత లేబర్ కార్డులు, 50 ఏళ్ల పైబడిన వారికి పింఛన్లు, ప్రమాద బీమా, వడ్డెర గురుకులాల స్థాపన, ఉచిత వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, వడ్డెర కార్పొరేషన్‌కు 1000 కోట్ల బడ్జెట్, మైనింగ్ మరియు ప్రభుత్వ పనుల్లో 20% రిజర్వేషన్, క్రషర్లు, కంప్రెసర్లు, జెసిబీలకు 50% సబ్సిడీ, భూముల కేటాయింపు, మౌలిక వసతులు, రాజకీయ ప్రాధాన్యం వంటి 14 ప్రధాన డిమాండ్లను వారు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, "రక్తం చెమట చిందించి రాళ్లను కొట్టి నిర్మాణాలకు పునాది వేసిన వడ్డెర్లు హైదరాబాద్ అభివృద్ధికి వెన్నెముక లాంటి వారన్నారు. పీజేఆర్ కాలంలో వడ్డెర్లకు ఇళ్ల పట్టాలు ఇచ్చారని, కానీ టీఆర్ఎస్ పాలనలో అవి రద్దయ్యాయన్నారు. ఇప్పుడు పక్కా ఇళ్లు కట్టించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిది" అని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "హైదరాబాద్‌లో వడ్డెర్లకు 5 ఎకరాల స్థలం కేటాయిస్తామని, లేబర్ కార్డులు, ప్రమాద బీమా పథకాలు త్వరలో అమల్లోకి వస్తాయన్నారు. మంత్రి అజారుద్దీన్, "వడ్డెరల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు అందరూ ఏకస్వరం గా వడ్డెర సంఘం డిమాండ్లు న్యాయమైనవని వాటిని అంగీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ వడ్డెర సంఘం నాయకులు వల్లెపు శివకుమార్, గుంజ రేణుక, వేముల యాదయ్య, వల్లెపు నరసింహారావు, పల్లపు సమ్మయ్య, గుంజ నారాయణ, బత్తుల లక్ష్మీకాంతయ్య, వేముల భరత్, బోదాసు రవి, వేముల సత్యం, పల్లపు రమేష్, జెరిపాటి రాజు, వల్లెపు గిరీష్, గుంజ ఆంజనేయులు, దండుగుల శేఖర్, బండారి కుమార్, బోదాసు కృష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు.

## మానవాళికి కొత్త రూపం నేర్పిన అక్టోబర్ విప్లవంతో వినూత్న మార్పు

ప్రపంచ చరిత్రను కొత్త దిశలో నడిపించి,

దోపిడి పీడనా లేని సమా సమాజం

సాధ్యమేనని చాటింది....

జార్ చక్రవర్తి పై విజయం సాధించిన

మహా పోరాటమది....

నెరవేరిన శాంతి, అందరికీ భూమి,

ఆహారం హామీలు....

సోషలిస్టు వ్యవస్థ వైపు అమెరికా ప్రజల

మొగ్గు....

అభివృద్ధిలో దూసుకుపోతున్న చైనా

సోషలిస్టు వ్యవస్థ....

అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో బిజెపి

విధానాలపై ఉద్యమించాలి.....



**హైదరాబాద్ నవంబర్ 08 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచ శాంతి, అందరికీ భూమి, ఆహారం హామీలను నెరవేర్చిన సోవియట్ యూనియన్ అక్టోబర్ విప్లవం సమాజంలో వినూత్న మార్పును తీసుకువచ్చింది. ప్రపంచ చరిత్రను కొత్త దిశలో నడిపించింది. దోపిడీ, పీటనలు లేని సమాజం సాధ్యమేనని ప్రపంచానికి చూపెట్టిన మాత్ర పోరాటం అది. అక్టోబర్ విప్లవ దినోత్సవాన్ని నవంబర్ 7న జరుపుకోవడానికి గ్రిగేరియన్ క్యాలెండర్ ప్రధాన కారణం. లెనిన్ నేతృత్వంలోని బోల్సివిక్ పార్టీ, బూర్జువాల్లు కలిసి రష్యాలో జార్ చక్రవర్తుల పాలనను కూడదోసి ఫిబ్రవరి 17న ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ప్రజలు ఆశించిన విధంగా యుద్ధాల నుండి విముక్తి, రైతులకు భూమి, అందరికీ ఆహార భద్రత అందించేందుకు బూర్జువాలు సిద్ధంగా లేకపోవడంతో ప్రజల సహకారంతో అక్టోబర్ విప్లవం ద్వారా లెనిన్ నాయకత్వంలో రహస్యాలో సోషలిస్టు ప్రభుత్వం ఏర్పడింది. ఆ ప్రభుత్వం జిద్దాల నుండి శాంతి కలిగించి, పేదలకు భూములను పంచింది. అందరికీ ఆహార భద్రత, సంక్షేమం అందించి, సమసమాజ నిర్మాణం ద్వారా జరిగే లాభాలను ప్రపంచానికి చాటిచెప్పింది. స్థానిక ప్రభుత్వాలకు అధికారాలు అప్పజెప్పి, ప్రజల ఆకాంక్షలకు అనుకూలంగా పాలన సాగడంతో లెనిన్ ప్రభుత్వం పట్ల విశ్వసనీయత ప్రజలలో పెరిగింది. ఓవైపు రష్యా జాతర మధ్య ఐక్యత కోసం సిద్ధాంతాన్ని రూపొందించడంతోనే అనంతరం సోవియట్ రష్యాగా ఏర్పాటు చేశారు. అదే సమయంలో జర్మనీతో వ్యూహాత్మక సంధి చేసుకుంది. 70 సంవత్సరాల పాటు రష్యా సోషలిస్టు ప్రభుత్వం ప్రపంచానికి ప్రత్యమ్నయ పాలన అందించి, సోవియట్ ఫలాలను ప్రపంచానికి చాటి చెప్పింది. 70 ఏళ్లలో అనేక దేశాల నేతలు సోషలిస్ట్ భావజాలం వైపు మొగ్గుచూపుతున్నారనేది ఇటీవల జరిగిన అనేక పరిణామాలు మనకు చూపించాయి. అనంతర కాలంలో వచ్చిన పాలకులు తీసుకున్న విధానాలతో 1989, 90 సోషలిస్టు వ్యవస్థ కూలిపోయింది. దీంతో కమ్యూనిస్టుల పని అయిపోయిందని పెట్టుబడిదారీ వ్యవస్థలోనూ ప్రజల సంక్షేమం ఉందని ప్రచారాన్ని కొన్ని శక్తులు అదేపనిగా చేపట్టాయి. సిద్ధాంతాన్ని అమలు చేయడంలో నాయకుల నిర్ణయాలు సరిగా లేకపోవచ్చు కానీ ఎప్పటికీ కమ్యూనిస్టు సిద్ధాంతం అత్యుత్తమమైనది. ఒక దేశంలో కమ్యూనిస్టు ప్రభుత్వం రావడం, సోషలిస్టు వ్యవస్థ నిర్మించడం వేరువేరు అంశాలు. ఉత్పత్తి విధానంలో మార్పు, ఆర్థిక విధానాలు, ఉద్యోగాల కల్పన, మహిళలకు సమాన అవకాశాలు వంటి అంశాలలో మార్పులు రాకుండా కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి వచ్చినంత మాత్రాన సోషలిస్టు వ్యవస్థగా మారిందని చెప్పలేము. పేదరి కాలనీ నిర్మూలించి, సంపద సృష్టించి, రోగ్గెన సంపదను ప్రజలకు పంచినప్పుడే ప్రజలలో కమ్యూనిస్టు పార్టీ పట్ల విశ్వాస నియత పెరుగుతుంది. ప్రపంచంలో సోషలిస్టు వ్యవస్థ పని అయిపోయిందన్న పెట్టుబడి దేశాలు సంతోషపడుతున్న సమయంలోనే చైనా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సోషలిస్టు వ్యవస్థ నేడు ప్రపంచం ముందుకు బలంగా వచ్చి, నిలబడి, తన శక్తిని ప్రపంచానికి చాటి చెప్పి, అగ్రగామి దేశంగా అభివృద్ధి చెందుతుంది. పేదరిక నిర్మూలన, అభివృద్ధి, ఉద్యోగాల కల్పనల్లో చైనా ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. పెట్టుబడిదారు దేశమైన అమెరికాకు గుండెకాయ లాంటి ఆర్థిక రాజధాని నియాకులో సోషలిస్టు బాబాజాలం ఉన్న జోహ్రాన్ మమ్ దాని అధికారంలోకి రావడం శుభ పరిణామం. అమెరికా ప్రజలు కూడా సోషలిస్టు వైపు మొగ్గ చూపుతున్నారనేది ఈ విజయం ద్వారా చెప్పకనే చెప్పినట్టుగా ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా మాక్సిజం ప్రభావం పెరుగుతున్న తీరును ఎవరు కాదనలేరు. కడు పేదరికంని నిర్మూలించడంలోనూ కేరళలోని కమ్యూనిస్టు ప్రభుత్వం విజయం సాధించడం మనందరికీ తెలిసిందే. రష్యాలో సోషలిస్టు ప్రభుత్వం వచ్చాక మహిళలకు, పురుషులకు సమాన పని హక్కులు కల్పించబడ్డాయి. పేదరిక నిర్మూలన జరిగింది, ప్రభుత్వమే పెట్టుబడులు పెట్టి, పరిశ్రమలను ఏర్పాటుచేసి, ఉద్యోగాలు కల్పించింది. రాజ్యపాలన నుండి మతాన్ని వేరు చేసింది, చర్చి నుండి పాఠశాలలను దూరం చేసింది. మన దేశంలో మాత్రం నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ పాలంలో మతాన్ని జోప్పిస్తూ, విద్య రంగంలోకి ఆర్ఎస్ఎస్ చొరబడింది. అక్టోబర్ విప్లవ స్ఫృతితో మోడీ సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను సన్నద్ధం చేయడమే కమ్యూనిస్టుల ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలి.....

## జియో అద్భుతమైన ప్లాన్.. 300% డేటాతో నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ ఉచితం




రిలయన్స్ జియో అనేక ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లను అందిస్తోంది. ఎంపిక చేసిన పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లు కూడా సేవలను అందిస్తున్నాయి. అంతర్జాతీయ ప్రయాణ సమయంలో ప్రీమియం సేవలు, కనెక్టివిటీని కోరుకునే వినియోగదారులకు కంపెనీ రూ.1549 పోస్ట్‌పెయిడ్ ప్లాన్ సరైనది. దాని ప్రయోజనాల గురించి తెలుసుకుందాం. ఈ ప్లాన్‌లో వినియోగదారులకు ప్రతి బిల్లింగ్ సైకిల్ కు 300% హై-స్పీడ్ డేటా అందిస్తోంది. వినియోగదారులు ఈ డేటా పరిమితిని మించిపోతే, అదనపు డేటాకు కి రూ.10 రుసుము వర్తిస్తుంది. దీనితో పాటు ఈ ప్లాన్ 500%వరకు డేటా రోల్‌ఓవర్ సౌకర్యాన్ని కూడా అందిస్తుంది. తద్వారా వినియోగదారులు వచ్చే నెలలో మిగిలిన డేటాను ఉపయోగించుకోవచ్చు.

**సేవలకు సబ్‌స్క్రిప్షన్**

ఈ పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌తో వినియోగదారులు రోజుకు 100 %హామీ%లు, అపరిమిత వాయిస్ కాలింగ్ ఎంపికను పొందుతారు. తద్వారా వారు ఎటువంటి అదనపు రుసుము లేకుండా తమ ప్రియమైనవారితో కనెక్ట్ అయి ఉండవచ్చు. దీనితో పాటు, ఈ ప్లాన్‌లో నెట్‌ఫ్లిక్స్ (మొబైల్), అమెజాన్ ప్రైమ్ లైట్ (రెండు సంవత్సరాల పాటు) సబ్‌స్క్రిప్షన్ కూడా ఉంది. తద్వారా వినియోగదారులు చాలా కంటెంట్‌ను ఆస్వాదించవచ్చు. ఈ ప్లాన్‌లో జియోటీవీ జియో సినిమా, జియోక్లౌడ్ వంటి సేవలకు యాక్సెస్ కూడా చేర్చబడింది. తద్వారా వినియోగదారులు లైవ్ టీవీ, సినిమాలు, క్లౌడ్ స్టోరేజ్‌ను సద్వినియోగం చేసుకోవచ్చు.

**విదేశాలకు వెళ్ళేటప్పుడు మీకు చాలా ప్రయోజనాలు లభిస్తాయి:**

అంతర్జాతీయంగా ప్రయాణించే వినియోగదారుల కోసం ఈ ప్లాన్‌లో 5% హై-స్పీడ్ డేటా, 500 నిమిషాల కాలింగ్ ఉన్నాయి. వినియోగదారులు 1%డేటా, 300 నిమిషాల కాలింగ్ పొందుతారు. విదేశాలకు ప్రయాణించేటప్పుడు కూడా కనెక్ట్ అయి ఉండాలనుకునే ప్రయాణికులకు ఈ సౌకర్యం ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది. జియో రూ.1549 పోస్ట్‌పెయిడ్ ప్లాన్ 5% నెట్‌వర్క్‌లలో అపరిమిత డేటా ప్రయోజనాన్ని అందిస్తుంది. దీనితో వినియోగదారులు హై-స్పీడ్ ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవచ్చు. స్ట్రీమింగ్, గేమింగ్, ఇతర ఆన్‌లైన్ కార్యకలాపాలను మరింత సులభతరం చేస్తుంది.

## మీ ఫోన్‌లో 1930 నంబర్‌ను సేవ్ చేసుకున్నారా? దీని ఉపయోగం ఏంటి?




నేటి డిజిటల్ యుగంలో సైబర్ మోసాల కేసులు వేగంగా పెరుగుతున్నాయి. కొన్నిసార్లు ఒకరి బ్యాంకు ఖాతా నుండి డబ్బు మాయమవుతుంది. అలాగే మరికొన్నిసార్లు లేదా వీడియో కాల్స్ ద్వారా ప్రజలు మోసపోతారు. అలాంటి సమయాల్లో చాలా మందికి వెంటనే ఏమి చేయాలో ఎక్కడ ఫిర్యాదు చేయాలో కూడా తెలియదు. ఈ సమస్య నుండి ప్రజలను కాపాడటానికి ప్రభుత్వం 1930 అనే ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్‌ను ప్రారంభించింది. ప్రజల సౌలభ్యం కోసం ఈ నంబర్ 24 గంటలూ, వారంలో 7 రోజులూ చురుకుగా ఉంటుంది. ఈ నంబర్ ద్వారా మీపై ఆర్థిక మోసం కేసును ఎలా నమోదు చేసుకోవచ్చో తెలుసుకుందాం.

**1930 సంఖ్య ఏమిటి?**

1930 అనేది జాతీయ సైబర్ నేరాల హెల్ప్‌లైన్ నంబర్. దీనిని భారత ప్రభుత్వం ప్రత్యేకంగా సైబర్ మోసానికి సంబంధించిన ఫిర్యాదుల కోసం ప్రారంభించింది. ఈ నంబర్‌కు కాల్ చేయడం ద్వారా మీకు జరిగిన ఎలాంటి ఆన్‌లైన్ మోసం గురించి అయినా మీరు సమాచారం ఇవ్వవచ్చు. ఈ నంబర్ దేశవ్యాప్తంగా పనిచేస్తుంది. అన్ని రాష్ట్రాల పోలీసులు దీనికి మద్దతు ఇస్తారు.

**1930 నంబర్‌కు ఎప్పుడు డయల్ చేయాలి?**

మీ బ్యాంక్ ఖాతా నుండి అకస్మాత్తుగా డబ్బు తీసివేసినప్పుడు, మీకు తెలియనప్పుడు మీరు ఈ నంబర్‌కు డయల్ చేయాలి. నకిలీ %ూ% లేదా కాల్ ద్వారా మోసం జరగవచ్చు. ఎవరో వీడియో కాల్ చేసి మిమ్మల్ని బెదిరించి డబ్బులు అడిగి ఉండవచ్చు. ఏదైనా వెబ్‌సైట్ లేదా లింక్ ద్వారా మోసం జరుగుతుంది. మీరు సైబర్ మోసానికి గురయ్యారని మీకు అనిపించిన వెంటనే వెంటనే 1930 కు కాల్ చేయండి.

**ఏ సమాచారం ఇవ్వాలి?**

కాల్ చేసిన తర్వాత మీ పూర్తి పేరు, మొబైల్ నంబర్, ఇంటి చిరునామా, జరిగిన మోసం వంటి మీ ప్రాథమిక వివరాలను అందించాలి. దీనితో పాటు, పోర్టల్‌లో మీ కేసును ఆన్‌లైన్‌లో నివేదించాలని కూడా కేంద్రం సలహా ఇస్తోంది. మీరు ఈ పోర్టల్‌లో కూడా మీ ఫిర్యాదును సులభంగా నమోదు చేయవచ్చు.

## ఈ ద్విచక్ర వాహనాలకు అధిక డిమాండ్.. దేశంలో అత్యధిక అమ్మకాలు!



భారతదేశం వరుసగా రెండవ సంవత్సరం ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ల మార్కెట్‌గా నిలిచింది. గత సంవత్సరం భారతదేశంలో ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ల అమ్మకాలు దాదాపు 20 శాతం పెరిగి దాదాపు ఏడు లక్షల యూనిట్లకు చేరుకున్నాయి. ఈ సమాచారం అంతర్జాతీయ ఇంధన సంస్థ నివేదికలో అందించింది. ప్రపంచ ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ మార్కెట్లో భారతదేశం అత్యధిక వృద్ధిని సాధిస్తోందని పారిస్‌కు చెందిన ఎనర్జీ రెగ్యులేటర్ తన గ్లోబల్ ఔట్‌లుక్-2025లో తెలిపింది.

**2024లో డిమాండ్ 10 శాతం పెరిగింది:**

గత సంవత్సరంతో పోలిస్తే ప్రపంచవ్యాప్తంగా త్రీ-వీలర్ మార్కెట్ ఐదు శాతం క్షీణించినప్పటికీ, ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ అమ్మకాలు 2024 నాటికి 10 శాతం కంటే ఎక్కువ పెరిగి 1 మిలియన్ వాహనాలను దాటవచ్చని అంచనా. మొత్తం త్రీ-వీలర్ అమ్మకాలలో ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ అమ్మకాలు దాదాపు నాలుగింట ఒక వంతు వాటా కలిగి ఉన్నాయి. 2023 నాటికి ఇది 20 శాతానికి పైగా పెరుగుతుంది. ఈ మార్కెట్ చాలా కేంద్రీకృతమై ఉంది. వీటిలో చైనా, భారతదేశం కలిసి మొత్తం ఎలక్ట్రిక్, సాంప్రదాయ త్రిచక్ర వాహనాల అమ్మకాలలో 90 శాతానికి పైగా వాటా కలిగి ఉన్నాయి. గత మూడు సంవత్సరాలుగా చైనాలో మూడు చక్రాల వాహనాల విద్యుదీకరణ 15 శాతం కంటే తక్కువగా స్తబ్దుగా ఉందని నివేదిక పేర్కొంది. 2023లో భారతదేశం చైనాను అధిగమించి ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ల మార్కెట్‌గా అవతరించింది. 2024లో ఈ స్థానాన్ని నిలుపుకుంది. అమ్మకాలు సంవత్సరానికి 20 శాతం పెరిగి దాదాపు 700,000 వాహనాలకు చేరుకున్నాయి.

**డ్రైవ్ పథకం నుండి ప్రయోజనం పొందండి:**

2024 లో విద్యుత్ అమ్మకాలు రికార్డు స్థాయిలో 57 శాతం వాటాను కలిగి ఉంటాయి. ఇది గత సంవత్సరం కంటే మూడు శాతం ఎక్కువ. కొత్త డ్రైవ్ పథకం కింద విధాన మద్దతు కారణంగా ఈ పెరుగుతున్న ధోరణి కొనసాగే అవకాశం ఉందని పేర్కొంది. ఈ పథకం కింద 2024లో వాణిజ్య ఉపయోగం కోసం 3,00,000 కంటే ఎక్కువ ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లకు మద్దతు ఇవ్వడానికి బడ్జెట్ కేటాయించింది చైనా, భారతదేశం, ఆగ్నేయాసియా ప్రపంచంలోనే అతిపెద్ద ద్విచక్ర, త్రిచక్ర వాహన మార్కెట్లు అని, 2024 లో ఈ వాహనాల ప్రపంచ అమ్మకాలలో 80 శాతం వాటాను కలిగి ఉన్నాయని తెలిపింది.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559